# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 230 (కాంప్లిమెంటరీ కాపీ) 9-5 - 2024 పేజీలు : 14 | Digital Edition





## రైతులన్నా, రాష్ట్రమన్నా..

# ప్రధానికి లెక్కే లేదు


- నమ్మించి మోసం చేయొచ్చనుకుంటుండు
- ఓటుతో కర్రుకాల్చి వాత పెట్టాలి
- 6వ తేదీనే 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు
- కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా..?

-మాట ఇస్తే తలనరుక్కుంటా

-పంద్రాగస్టుకు రైతు రుణమాఫీ : ఆర్మూర్, నిజామాబాద్ కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి

–ఆర్మూర్, నిజామాబాద్‌సిటీ

"పోయిన సారి ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని గుండు అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చిండు. రాజ్‌నాథ్ సింగ్‌ను పిలిపించి మాట ఇచ్చిండు. ఆయన గెలిచి ఐదేండ్లయింది. మోడీ గెలిచి పదేండ్లయింది. కానీ ఇప్పటికీ పసుపు బోర్డు రాలేదు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చినరు. ఈసారి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని మోడీ మళ్లీ హామీ ఇస్తున్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్‌లో మాట ఇస్తే వాయిదాలు వేస్తుండేనా..? రైతులన్నా.. వివరాలు 2లో




వివరాలు 2లో




- అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్
- ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలే
- ఈ వయస్సులో ఏం సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాడు
- వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం: గజ్వేల్, నర్సాపూర్, దుండిగల్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

-నర్సాపూర్/దుండిగల్

"అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. వివరాలు 2లో

# రైతులన్నా, రాష్ట్రమన్నా.. ప్రధానికి లెక్కేలేదు

- నమ్మించి మోసం చేయొచ్చనుకుంటుండు
- ఓటుతో కర్రుకాల్చి వాత పెట్టాలి
- 6వ తేదీనే 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు
- కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా..?
-మాట ఇస్తే తలనరుక్కుంటా
-పంద్రాగస్టుకు రైతు రుణమాఫీ : ఆర్మూర్, నిజామాబాద్ కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి

–ఆర్మూర్, నిజామాబాద్‌సిటీ

"పోయిన సారి ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని గుండు అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చిండు. రాజ్‌నాథ్ సింగ్‌ను పిలిపించి మాట ఇచ్చిండు. ఆయన గెలిచి ఐదేండ్లయింది. మోడీ గెలిచి పదేండ్లయింది. కానీ ఇప్పటికీ పసుపు బోర్డు రాలేదు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చినరు. ఈసారి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని మోడీ మళ్లీ హామీ ఇస్తున్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్‌లో మాట ఇస్తే వాయిదాలు వేస్తుండేనా..? రైతులన్నా.. మన రాష్ట్రం అన్నా.. మోడీకి లెక్క లేదు. నమ్మించి మోసం చేయొచ్చని అనుకుంటున్నారు. రైతాంగానికి మాట ఇచ్చి మోసం చేసిన కవితను బండ కేసి కొట్టిర్రు. ఈసారి అరవింద్‌కు కర్రుకాల్చి వాత పెట్టాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆర్మూర్, నిజామాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలు, కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

దేవుడి పేరుతో ఓట్లు అడగడం ప్రలోభ పెట్టడం బీజేపీకి భావ్యమా అని ప్రశ్నించారు. తాము దేవుళ్లను కొలువలేమా.. ఎల్లమ్మకు, పోశమ్మకు, మైసమ్మకు కోడిని కోసినం.. కల్లు పోసినం.. భక్తి గురించి, పూజ గురించి బీజేపీ వాళ్లే మనకు చెప్పాలా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని, మనలను మోసం చేయాలని చూస్తున్నారని, మరొక్కసారి చెప్తున్నా.. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని, బజార్ల దేవుడి ఫొటో పెట్టి ఓట్లు అడిగేవాడిని బిచ్చగాడు అంటారని ఎద్దేవా చేశారు. ధర్మాన్ని కాపాడుకోవాలన్నా, రైతుల సమస్యలు తీర్చుకోవాలన్నా, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

6వ తేదీనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు

'రైతు భరోసా నిధులు వస్తలే అని కేసీఆర్ అంటున్నాడని, 9వ తేదీలోగా వేయకపోతే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని, వేస్తే తాను ముక్కురాస్తానని కేసీఆర్ సవాల్ విసిరారని, 9వ తేదీ కాదు.. 6వ తేదీనే రాష్ట్రంలో ఉన్న 69 మంది లక్షల రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు వేశామని తెలిపారు. సవాల్ విసురుడు కాదు.. సవాల్ మీద నిలబడాలని అన్నారు. రైతుభరోసా నిధులు వేసినం.. రైతుల ఖాతాల్లో చూడండి. మాట ఇస్తే.. తల తెగిపడ్డా వెనక్కు తీసుకోనని స్పష్టంచేశారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైలుకు పంపినా నిటారుగా నిలబడి కొట్లాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు తెలిపారు. హరీశ్‌రావు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, పంద్రాగస్టులోగా చేస్తానని మాట ఇచ్చినట్టు చెప్పారు. కానీ హరీశ్‌రావు చేయలేవని అంటున్నాడని, పంద్రాగస్టున దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు రైతులకు నిధులు వేసి సిద్దిపేటకు పట్టిన శనీశ్వర్‌రావును వదిలిస్తానని స్పష్టం చేశారు. నాయకులు వచ్చి రైతు సమస్య పరిష్కరిస్తామని, కొట్లాడుతామని అంటున్నారని, జీవన్‌రెడ్డి స్వతహాగా రైతు అని, చీకటి పడితే ఎక్కడున్నా ఇంటికి వెళ్లి సాగు పనులు చూసుకుంటుండేవాడని తెలిపారు. ఆయనకు మించి రైతుల గురించి ఇంకా ఎవరికి ఎక్కువ తెలుసని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు చేస్తే.. హర్యానా, పంజాబ్ నుంచి లక్షలాది మంది రైతులు మోడీ మెడలు వంచారని గుర్తుచేశారు. అలాంటి తెగువ నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంత రైతులకు ఉందని, ఆత్మగౌరవం కోసం ఆఖరి వరకు కొట్లాడుతారని అన్నారు. కాబట్టి రైతు పక్షపాతి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్నర్ మీటింగ్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్వర్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు కార్మికులు మృతి

- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో ఘటన
- మరో చోట నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు

–సిటీబ్యూరో/దుండిగల్/ బేగంపేట్

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో కురిసిన కుండపోత వర్షానికి బాచుపల్లిలోని రేణకా ఎల్లమ్మ కాలనీలో ఓ భవన నిర్మాణ ప్రాంతంలో రిటెయినింగ్ వాల్ కూలి ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, చిన్నారి ఉన్నారు. వారంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కూలీలుగా అధికారులు గుర్తించారు. జేసీబీల సహాయంతో శిథిలాలు తొలగించి మృతదేహాలను బయటికి తీశారు. ఈ ఘటనపై బిల్డర్, సెంట్రింగ్ కాంట్రాక్టర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**వివరాలు ఇలా..**

బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో గల సర్వే నెంబర్ 345, 406లో సుమారు 2వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో హరిజన్ రిజ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ.. హెచ్‌ఎండీఏ అనుమతితో సెల్లార్, ప్లస్ 5 అప్పర్ ఫ్లోర్లతో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 15 కుటుంబాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. వారు ఆ ప్రదేశంలోనే రేకుల షెడ్స్ వేసుకుని నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి భారీ వర్షానికి భవనం చుట్టూ నిర్మించిన రిటెయినింగ్ వాల్ కార్మికుల రేకుల షెడ్లపై కూలింది. కార్మికులు షెడ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. కొందరు అందులోనే చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న బాచుపల్లి సీఐ ఉపేందర్ నేతృత్వంలో బృందం వెంటనే రంగంలోకి దిగింది. సిమెంటు మట్టి గడ్డలను తొలగించి కార్మికులను రక్షించేందుకు ప్రయత్నించింది. అయితే ఏడుగురు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణం కోల్పోయారు. గాయపడిన వారిని మమత హాస్పిటల్‌కు తరలించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు అధికారులు సహాయక చర్యల్లో పాల్గొని రిటెయినింగ్ వాల్ శిథిలాలను తొలగించారు. ఆ శిథిలాల కింద నుంచి ఏడు మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో తిరుపతి మాఝీ (20), శంకర్ (22), రాజు (25), రాజు భార్య ఖుషి(25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4) ఉన్నారు.

నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు

బేగంపేటలోని నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. ఇందుకు సంబంధించి బేగంపేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జయచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్‌లోని నాలాలో రెండు మృతదేహాలను బుధవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను బయటకు తీయించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాల వద్ద లభించిన ఆధారాల ప్రకారం వారు ఒడిశా ప్రాంతానికి చెందిన చంద్రపాండా(38), మనోజ్ దాస్(45)గా గుర్తించారు. వీరిద్దరు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఓ గదిలో ఉంటూ.. అమీర్‌పేట్‌లోని ఓ హోటల్లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇరువురు విధులు ముగించుకుని ఓ వైన్ షాపులో మద్యం సేవించినట్టు తెలిసింది. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో భారీ వర్షంలో రైలు పట్టాలు దాటుతుండగా నాలాలో పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ప్రమాదవశాత్తు నాలాలో పడ్డారా.. మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?

- అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్
- ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలే
- ఈ వయస్సులో ఏం సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాడు
- వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం: గజ్వేల్, నర్సాపూర్, దుండిగల్‌లో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

-నర్సాపూర్/దుండిగల్

"అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. మరోవైపు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఎజెండాలో పేదల సంక్షేమమే లేదు.." అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో అభివాదం చేస్తూ వెళ్లి.. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రోడ్ షో, కార్నర్ మీటింగ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్‌లో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీనీ అమలు పరచలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తాయని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి రైతులకు సాగునీరు అందించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి పైసా లాభం చేకూర్చలేదని, ఆయన ఎజెండాలో పేదల సంక్షేమమే లేదని విమర్శించారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతుల ను చంపిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. యూపీ ఎన్నికలు వచ్చేసరికే రైతులకు సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోడీ అని ఎద్దేశా చేశారు. ఏ ప్రధానమంత్రి కాలంలో దేశం దిగజారనంతగా దిగజారిపోయిందన్నారు. పదేండ్ల మోడీ పాలనలో ఎవరికి ఎలాంటి ఉపయోగమూ జరగలేదన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం హల్దీ వాగుపై, మంజీరా నదిపై పది చెక్ డ్యాములు నిర్మించానన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా తిరిగి తీసుకుందని విమర్శించారు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు. అందరూ ఏకమై తెలంగాణను కాపాడుకోవాలన్నారు. తమ హయాంలో అందరికీ రైతుబంధు ఇచ్చామని, ఇప్పుడు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేను చేశానని, ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్టుగా 70 ఏండ్ల వయసులో ఏమి సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెసులోకి వెళ్లాడో చెప్పాలన్నారు. తన సర్వే ప్రకారం మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మెన్ నహీముద్దీన్, జెడ్పీటీసీలు పబ్బ మహేష్‌గుప్తా, బబ్యానాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు చంద్రశేఖర్, రమణ గౌడ్, సత్యం గౌడ్, భిక్షపతి, సూరారం నరసింహులు పాల్గొన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దిగజారుస్తోంది..: మల్కాజిగిరిలో కేసీఆర్‌హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తోందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని దుండిగల్ రోడ్‌షోలో ప్రసంగించారు. బీజేపీని గెలిపిస్తే విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఇంటికీ రూ.15లక్షలు ఇస్తామని మోడీ అన్నారని, ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. అంతర్జాతీయంగా విశ్వగురువు అని ప్రచారం చేసుకునే మోడీ.. విశ్వం మొత్తం మీద దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో జంట నగరాలను పవర్ ఐలాండ్‌గా మార్చానని, న్యూయార్క్‌లో, లండన్‌లో కరెంటు పోయినా.. హైదరాబాద్‌లో కరెంటు పోకుండా చేశానని అన్నారు. ఇప్పుడు కొద్దిపాటి వాన పడితే ఆరు, ఎనిమిది, పది గంటలు కరెంటు పోతున్నదన్నారు.

పార్లమెంటులో బీఆర్‌ఎస్ వారు డజను మంది ఉంటేనే కచ్చితంగా తెలంగాణ హక్కులు కాపాడతారని,. తెలంగాణకు నిధులు తెస్తారని అన్నారు.


# ఇకమూడ్రోజులే

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

- 13న పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ఫలితాల కోసం వేచి చూడాల్సిందే..

సార్వత్రిక పోరు చివరి ఘట్టానికి చేరుకున్నది. ఢిల్లీ పెద్దలు రెక్కలు కట్టుకుని తెలంగాణ గడ్డపై వాలి మరీ ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఓటరన్నను ప్రసన్నం చేసుకోవటానికి వరాలజల్లులు కురిపిస్తున్నారు.ఈ సమరంలో గెలుపుపై ఎవరి ధీమా వారిదేనన్న తీరు కనిపిస్తోంది. ప్రచార సభలకు భారీగా తరలి వస్తున్నా.. అవి ఓట్లుగా మారుతాయా అనే ఆందోళన అన్ని పార్టీలనూ వెంటాడుతోంది.

–హైదరాబాద్‌బ్యూరో




పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజీకి చేరింది. మరో మూడ్రోజుల్లో పార్టీల ప్రచారం కూడా ముగియనుంది. ఈనెల 13న పోలింగ్ జరిగితే, ఫలితాలు జూన్ 4వ తేదీన వెల్లడవుతాయి. అంటే పోలింగ్ అయ్యాక, ఫలితాల కోసం 21 రోజుల పాటు సస్పెన్స్‌ను భరించాల్సిందే. రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో తమ అభ్యర్థుల్ని పోటీకి నిలిపాయి. సీపీఐ(ఎం) భువనగిరి లోక్‌సభ స్థానంలో పోటీ చేస్తుంది. అలాగే మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే పోటీ చేస్తుంది. సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. సీపీఐ(ఎం) కూడా భువనగిరి మినహా మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. 2019 ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలిచిన బీజేపీ ఈసారి ఆ సంఖ్యను పెంచుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఇప్పుడున్న స్థానాలను నిలుపుకోవడం కూడా కష్టంగా మారినట్టు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు పూర్తిగా ముక్కోణపోటీలో రుగుతున్నాయి. మెజారిటీ సీట్ల సాధనపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్ని నియోజకవర్గాల్లోనూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పలుచోట్ల అభ్యర్థుల గెలుపును ఆయా ఉమ్మడి జిల్లాల మంత్రులకు అప్పగించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ కూడా అన్ని లోక్‌సభ స్థానాలను చుట్టివస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక బీజేపీ ఎన్నికల ప్రచారం పూర్తిగా ప్రధాని మోడీ, కేంద్ర హౌంమంత్రి అమిత్‌షా, ఆపార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాల పర్యవేక్షణలో జరుగుతున్నది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్ దాదాపు ప్రచారానికి దూరంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అడపాదడపా హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో మాత్రమే ఆయన తూతూ మంత్రంగా తిరుగుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి పోటీ చేస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకే గతంలో లక్ష్మణ్ ప్రాతినిధ్యం వహించిన ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. కనీసం అక్కడ కూడా కిషన్‌రెడ్డి కోసం ప్రచారం చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ ఎన్నికల్లో వెల్లడవుతున్నదని ఆపార్టీ శ్రేణులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ 12 నుంచి 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ కూడా అదే లక్ష్యాన్నిపైకి ప్రకటించినా, ఆపార్టీకి క్షేత్రస్థాయిలో నాయకత్వం, కార్యకర్తలు లేకపోవడంతో అవరోధంగా మారింది. ఇక బీఆర్‌ఎస్ కూడా ఇదే లక్ష్యాన్ని పెట్టుకొని ప్రచారం చేస్తుంది. అయితే త్రిముఖ పోటీలో బీఆర్‌ఎస్ మూడోస్థానానికి పడిపోయి, బీజేపీకి మేలు జరుగుతుందనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈనెల 11వ తేదీతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. మూడు ప్రధాన పార్టీలు ఈలోపు ఓటర్లను ఆకట్టుకొనేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే పోలింగ్‌కు ముందు రోజైన 12వ తేదీ కీలకంగా మారనుంది. ఆరోజే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయపార్టీలు అందివచ్చిన అవకాశాలన్నింటినీ వాడుకోవాలని భావిస్తున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఉచితాలు, తాయిలాలతో పోలిస్తే, లోక్‌సభ ఎన్నికల్లో ఇవి చాలా తక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఎన్నికలతో సంబంధం లేని సాధారణ ప్రజల నుంచి తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఆభరణాలే ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఓటర్లకు పంచేందుకు అవసరమైన సొమ్మును ప్రధాన రాజకీయపార్టీలు ముందుగానే బూత్ స్థాయిలో ఆయా బస్తీల్లోకి చేర్చేశాయనే ప్రచారం జరుగుతుంది. ఇవన్నీ ఈనెల 11వ తేదీ రాత్రి నుంచి ఓటర్లకు చేరే అవకాశాలు ఉన్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం మరింత పటిష్టమైన నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. మరోవైపు 13వ తేదీన జరిగే పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసింది. కేంద్ర బలగాల పహారాల్లో ఎన్నికల ఫెలిసిటేషన్ సెంటర్లు ఉన్నాయి. ఈవీఎంల తనిఖీలు పూర్తయ్యాయి. ఈనెల 11వ తేదీ ఆయా రాజకీయపార్టీల ఏజెంట్ల సమక్షంలో మరోసారి ఈవీఎంలను పరిశీలించనున్నారు. రసవత్తరంగా సాగుతున్న ఈ పోరులో ఓటరు తీర్పు ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే!

## కాకర్లపల్లి బిఆరెస్ పార్టీకి బిగ్ షాక్...



**బి ఆర్ స్ పార్టీకి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్,వార్డ్ మెంబెర్,నాయకులు, కార్యకర్తలు,మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరిక...**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 8

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఐటి, పరిశ్రమలు%ం%శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని మండలం కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు మంథని పట్టణంలో ఐటి, పరిశ్రమలు%ం%శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో బి ఆర్ స్ పార్టీకి చెందిన కాకర్లపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ ఇసెంపల్లి మహేందర్,వార్డ్ మెంబెర్ ఎనగందుల రవి,నాయకులు,కార్యకర్తలు, మహిళలు దాదాపు 40 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.వారికీ మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన ఓదెలు, ఉపాధ్యక్షులు కన్నెబోయిన కుమారస్వామి,సీనియర్ నాయకులు తన్నీరు లక్ష్మన్,ఆకుల మల్లయ్య, భాస్కర్ల శంకరయ్య,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎలకుర్తి మహేష్, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు..మెండే రాజయ్య,ఈసంపల్లి మధుకర్,సెనం మల్లయ్య, మంథని సాగర్,బడుగు సమ్మయ్య,రెండ్ల రాములు,మీరాల చంద్ర శేఖర్, ఎనగందుల సాయి,ఎనగందుల శంకర్,లక్ష్మి, తన్నీరు సదానందం, బడుగు స్వప్న,బడుగు సతీష్,కొంతం స్వామి,బెల్లం వెంకట స్వామి, ఒడ్డేపల్లి అజిత్,తోట శశి కళ,బెల్లం రాజేశ్వరి,తోట రాయమల్లు,బడుగు స్వప్న, ఇసెంపల్లి విజయ,స్వప్న, లక్కం రాజమణి, సూరం రాజేశ్వరి, మంథని నిర్మల,ఇసెంపల్లి పద్మ మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 45వ బూత్ లో ఇంటి ఇంటి ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపల్ 45వ బూత్ లో పలు కాలనీలలో విస్తృ తంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఓటర్ను కలిసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేసినారు.ఈ కార్యక్రమంలో కానుగుశేఖర్ ముదిరాజ్,మాజీ షాదీఖాన చైర్మన్ ఎజాజ్ పాషా,అను బాయ్,రాఘవేందర్,హరిఫ్,బాబా,యాకూబ్,కరీంపాషా, నవీన్,కృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం



మనోహరాబాద్ 8మే(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు కాంగ్రెస్ నాయకులు వెళ్లి ప్రచారం నిర్వహించారు.బుధవారం ఉమ్మడి మండల ప్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై వారికి అవగాహన తెస్తూ మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని,ప్రతి పేద మహిళ బ్యాంక్ ఖాతాలో లక్ష రూపాయలు వేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరి,రమేష్,నరేష్ రెడ్డి,భాషబోయిన సత్యనారాయణ,పాల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం ప్రారంబించిన బిఅర్ఎస్ పార్టీ



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామ బిఅర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామంలోని మార్కండేయ కాలనిలోగడప గడపకు వెళ్లి భువనగిరి పార్లమెంట్ బిఅర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్ధి క్యామ.మల్లేశ్ కారు గుర్తుకు ఓటువేసి అత్యదిక మెజారీటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కళ్లెంశ్రీనివాస్ రెడ్డి, యుత్ అద్యక్షులు పాకరాము,బిఅర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు జెనిగల నరసింహా,కొండవిజయ్ కుమార్ గౌడ్,ఏసూరీనరసింహా,సాయినిశంకర్,బొమ్మకిష్టయ్య, పీనింటిజంగారెడ్డి బొమ్మరాములు, వడ్డేపల్లిరాములు తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి ప్రధాని నరేంద్ర మోడీయే...



**భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ గెలుపుకై పిలుపు**

ప్రజా గొంతుక/ నర్మెట మండలం:

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు దరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ అసెంబ్లీ ఇంచార్జ్ హరి గౌడ్ మరియు బెజాడి బీరప్ప హాజరయ్యారుఅనంతరం వారు మాట్లాడుతూ...నరమెట్ట మండలంలోని గిరిజన బంజరులందరూ

భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి శ్రీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు

మన ప్రియతమ నేత విశ్వ గురువు పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత శ్రీ నరేంద్ర మోడీ ని 3వసారి భారత ప్రధానమంత్రిగా చేయాలనీ పేదలకు నేరుగా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రతి చిట్టచివరికి అందుతున్నాయని అన్నారు.

మోడీ ప్రభుత్వం వస్తేనే దేశాన్ని రక్షా అని ప్రపంచ దేశాలే భారతదేశం వైపు చూసే విధంగా గత పది సంవత్సరాల పాలన మన మోడీ ప్రభుత్వమని అన్నారు ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసింది మోడీ గారి ప్రభుత్వమని అన్నారు మరియు ములుగులో సమ్మక్క సారక్క విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ



గారిదని అన్నారు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించింది మోడీ ప్రభుత్వం అని అన్నారు 500 సంవత్సరాల హిందువుల కళ అయినటువంటి రామ మందిరాన్ని నిర్మించిన ఘనత శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ది అని అన్నారు గత పది సంవత్సరాలలో 370 ఆర్టికల్ ,మరియు త్రిబుల్ తలాక్ ,స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ ,ఆయుష్మాన్ భారత్ కార్డు, ఫసల్ బీమా యోజన, దేశంలోని రైతులకి కిసాన్ సమృద్ధి యోజన ,నరేంద్ర మోడీ గారు గత పది సంవత్సరాల్లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందాయని అన్నారు.ముచ్చటకు మూడోసారి ప్రధాని గెలిపిస్తే ఐదో ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారతదేశం మూడో ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని

మన దేశ భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ గారిని ముచ్చటగామూడోసారి గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ వల్ల శ్రీనివాస్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి ధరావత్ శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు శాతల్లి రాజు మండల ఉపాధ్యక్షులు ధరావత్ వినోద్ మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు దళిత మూర్చ మండల అధ్యక్షులు కొమురవెల్లి బిజెపి నాయకులు మురళి కిరణ్ రాజు గాల్ రెడ్డి నారాయణరెడ్డి శ్రీనివాస్ ప్రభాకర్ మరియు వివిధ తండాల నుండి బంజారా నాయకులుతదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి

గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను ఏప్రిల్ 27 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు పి డి ఎస్ యూ జిల్లా కోశాధికారి జె గణేష్ గురువారం తెలిపారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కౌన్సిల్ విజయవంతానికై గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చారిత్రక అంశాలను వక్రీకరిస్తూ దళిత గిరిజన, అణగారిన, మైనారిటీ వర్గాల ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. భారతదేశాన్ని లౌకిక దేశంగా కాకుండా హిందూ మత రాజ్యాంగ మార్చేందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా, బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురాబోతున్నారని విమర్శించారు. ప్రపంచంలో అభివృద్ధిలో పోటీ పడుతుంటే మన దేశంలో ఉన్నటువంటి బీజేపీ పాలకులు మతం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించి, ప్రశ్నించిన ప్రజాస్వామిక వాదులపై ఫాసిస్ట్ క్రూర రాజ్యనిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా రేపటి భవిష్యత్తును కాపాడుకోవడానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడానికి, విద్యారంగ సమస్యలపై చర్చించడానికి ఏప్రిల్ 27 న జరిగే రాష్ట్ర




స్థాయి జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని విద్యార్థి శ్రేణులను కోరారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం / నస్పూర్

లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.) 008-బెల్లంపల్లి (ఎస్.సి), 0004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ గడువు ముగుస్తున్నందున దరఖాస్తు చేసుకుని ఇప్పటి వరకు వినియోగించుకోని ఆఖరు రోజు అయినందున ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జరిగినశాసనసభ నియోజకవర్గ ఎన్నికల మాదిరిగా డిస్టిబ్యూషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేనందున ఈ నెల 8వతేదీన ఖచ్చితంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్అవకాశం కల్పించడంతో పాటు జిల్లాలో 3 ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## జై స్వరాజ్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

**అభివృద్ధి చేసి చూపిస్తా**

**ఎంపీ అభ్యర్థి వేముల నరేందర్**

వలిగొండ మే 8

ప్రజా గొంతుక ప్రతినిధి



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా జై స్వరాజ్ పార్టీ అభ్యర్థి వేముల నరేందర్ వలిగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేకమంది రాజకీయ పార్టీలను గెలిపించిన కానీ నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని కానీ ఒక్క అవకాశం జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా తనకు పెన్ను గుర్తుకు.ఓటు వేసి గెలిపించి నట్లయితే అభివృద్ధి చేసి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తానని ఆయన అన్నారు.

## గోపరాజుపల్లి లో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**హస్తం దే హవా. అంటున్న పార్టీ శ్రేణులు క్యాడర్లో హుషారు**

వలిగొండ మే 8 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మండల్ నాయకులు గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచార నిర్వహించారు ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ అభ్యర్థి చామల.కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి నాయకులు చిల్లర స్వామి పుల్లగూరల.లింగారెడ్డి..తాజా మాజీ ఉప సర్పంచ్ ఏనుగుల ఐలయ్య. పాలకూరల మల్లేశం. సిపిఐ నాయకులు. పాలకూర రఘు.సలిగంజి నరసింహ. వల్లమల్ల రాజు. కట్ట మల్లేశం. ఏనుగుల లింగయ్య. వలమల్ల బిక్షపతి. పోల బోయిన రాములు తదితరులు పాల్గొన్నారు

## రంజిత్ రెడ్డి గెలుపే మా లక్ష్యం

**చేవెళ్ల గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే**

**బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్తోనే న్యాయం**

**జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్వీడ్ విట్టల్ నాయక్**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని తాండ,అదేవిధంగా చెల్లపూర్ గ్రామ పరిధిలోని హనుమ నాయక్ తండాలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్,మండల యువ నాయకులు రాహుల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.గతంలో ఇందిరా గాంధీ హయంలో బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు భూములు, బోరు బావులు,ఎడ్ల బండ్లు పంపిణీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీయే అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఏ విధంగా అయితే అధిక మెజారిటీతో గెలిపించారో,అదేవిధంగా చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నియమించిన గడ్డం రంజిత్ రెడ్డిని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినారు.మే 13న జరగబోయే ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించుకొని మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలోని

### అసెంబ్లీ సెగ్మెంట్లకు స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన:¯ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ ఎన్నికల పోలింగ్ నమోదైన ఈవిఎం యంత్రాల తరలింపుకు స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలని, అలాగే కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారుబుధవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర లతో కలిసి పరిశీలించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జెఎన్టియు రామగిరి కళాశాలలో జరుగుతుందని అన్నారు. మే13న పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవీఎం యంత్రాలు రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జేఎన్టీయూ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేరుకుంటాయని అన్నారుజేఎన్టీయూ కళాశాలలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం వద్దకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాలను పటిష్ట బందోబస్తుతో తీసుకొని వస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఈవిఎం యంత్రాలను వరుస క్రమంలోభద్రపర్చాలని, అందుకోసం ముందుగానే మార్కింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజికి సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ లో వద్ద పటిష్ట భద్రత వ్యవస్థ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేయాల్సిన భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు, భారి కేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారుకౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గది సిద్ధం చేయాలని, అందులో వేగవంతంగా ఉండే అంతర్జాలం, ఇతర అన్ని సదుపాయాలు పరిశీలకులకు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వి.హనుమ నాయక్, బి.గంగయ్య, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను శాలువతో సత్కరించిన చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగొడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కాంక్షిస్తు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చిన్నకొండూరు రోడ్డులో ఏర్పటు చేసిన కార్నర్ మీటింగుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకోమటి రెడ్డిరాజగోపాల్ రెడ్డి,ఎంపి అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి లక్కారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయనికి రావడం జరిగినది. వారు వచ్చిన సందర్బంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు వారిని శాలువతో సత్కరించి శుభాకాం క్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు

బిఆర్ఎస్ పార్టీ నుండి 40 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు

,బానోతు రవి మాజీ సర్పంచ్

,బానోతు బాలాజీ మాజీ సర్పంచ్

, తేజావత్ తులసీరామ్ మాజీ ఉపసర్పంచ్

చెన్న రజిత మాజీ వార్డు మెంబర్

, జరుపుల కౌసల్య,

మాలోత్ సుశీల బద్రు ,కో ఆప్షన్ వీరితోపాటు 40 కుటుంబాలు

కస్నాతండ ,గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా కస్నాతండ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా అండదండగ ఉంటామని బిజెపి ట

బిఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు విని వారికి ఓటు వేయొద్దని పార్లమెంటు ఎలక్షన్లు అయిపోయిన తర్వాత బిఆర్ఎస్ మోసాలను బయటపెట్టి వారు చేసి చేసిన అవినీతి అక్రమాలను ప్రజల ముందు పెడతామని తెలిపారు



ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి పిసిసి సభ్యులు డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, ఈ దునూరి సాయి కృష్ణ, అణువుల రణధీర్ రెడ్డి, తమ్మిశెట్టి సాంబయ్య, తదితరులు పాల్గొంటున్నారు

## మార్నింగ్ వాకర్స్ ను ఓటు అభ్యర్థించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి.







భువనగిరి మే 8 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో మార్నింగ్ వాకర్స్ ను కలిపి ఒక అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి.అభ్యర్థించారువాకింగ్, రన్నింగ్ చేస్తూ వాకర్స్ తో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు చూపుతూ , ఈ నెల 13న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు కూరగాయల వ్యాపారులను, టిఫిన్ సెంటర్స్, టీ స్టాల్స్, చికెన్ సెంటర్స్ వ్యాపారులను ఓటు అభ్యర్థించారు.

## కార్మికులు కష్టజీవులు బలపరచిన సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణం కేంద్రంలోనీ కందాల రంగారెడ్డి స్మారక భవన్ లో పార్లమెంట్ ఎన్నికలు వృత్తీదారుల కర్తవ్యం అనె అంశంపై సదస్సు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు రాయగిరి కిష్టయ్య అద్యక్షతన జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వృత్తి సంఘాల కో కన్వీనర్ పైల్లఆశయ్య,మాట్లాడుతు కేంద్రంలో అదికారంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్,రైల్వే,ఇన్స్యూరెన్స్ సంస్థలలో 27% ఓబీసీ రిజర్వేషన్లను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టిందని ఆయన విమర్శించారు. నిరంతరం పెదల పక్షణా పోరాడు తున్న ఎండి జహంగీర్ ను గెలిపించాలని అన్నారు.చెనేత కార్మికుల గురించి మాట్లాడిన చరిత్ర లేదని కులం పేరుతో ఓట్లు అడగటం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో గొర్ల కాపరుల గురించి ఏ ఒక్క పథకం పెట్టిన చరిత్ర లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అద్యక్షులు బాతరాజు దశరథ, చెనేత కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు గుర్రం నరసింహా,గౌరవ అద్యక్షులు గోశికస్వామి, కల్లుగీత కార్మిక సంఘం చౌటుప్పల్ అద్యక్షులు బత్తులలక్ష్మయ్య, చౌటుప్పల్ మండల అద్యక్షులు అంతటిఅశోక్,మద్దెలరాజయ్య,గొర్రలకాపల సంఘం మండల అధ్యక్షులుకొండెశ్రీశైలం,గరిశెనరసింహ తదితరులు పాల్గొన్నారు.



## పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మలిదశఉద్యమకారుడు కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు



-వర్ర వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక 11వ వార్డు పాత నాగార్జున కాలేజీ రోడ్డు వీరయ్య నగర్ లో తెల్లవారుజామున హాలియా పట్టణ పుర ప్రముఖులు ( ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి)కీర్తిశేషులు చాపల మట్టయ్య స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహంలో కీర్తిశేషులు చాపల మట్టయ్య పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్థానిక కౌన్సిలర్ హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి,చిల్కాపురం మాజీ సర్పంచ్ తుడుం ముత్తయ్య, అనుముల మండల పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రు నాయక్,ముత్యాల జానయ్య,పేరూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి...

– అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించు కునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్లను సిద్దం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు



కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చర్ల1990-91-10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో మిత్రునికి ఆర్థిక సహాయం





ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం గోపల్లి గ్రామం లో రాజా రావు నీరుపేద కుటుంబం. రెక్క ఆడితేగాని డొక్కడని కుటుంబం పూరి గుడిశలో నివాసం కడుదీనంగా బ్రతుకు కోనసాగిస్తూన్న రాజారావు. అతనికి ఆరోగ్యం బాగు లేక . భద్రాచలం డాక్టర్. మోహన్ రావు ఆసుపత్రి లో టెస్టులు చేసి కడుపులో ప్రేగు ఇన్ఫెక్షన్ అయిందని వెంటనే, ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రుడు కొంగూరి వెంకటేశ్వర్లు. వెళ్లి ధైర్యం చెప్పి చర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 లో 10వ తరగతి చదువుకున్న మిత్రుల కు విషయం తెలుపగా అందరూ స్పందించి అనారోగ్యంతో బాధపడుతున్న, బయ్య. రాజారావు కి 26.500, రూ ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతే కాదు. 1990-91 బ్యాచ్ లో ఎవరికైనా ఆర్థిక పరిస్థితిబాగా లేకుంటే మేమున్నామంటు మిత్రులు అండగా నిలుస్తున్నారు.చర్లలో 1990- 91 బ్యాచ్ మిత్రులు- మహిళ మిత్రురాళు ్ళ. వెంటనే స్పందిస్తూ వెంటనే ఆర్థిక సహాయం అందిస్తూన్నారు. చర్లలో 1990-91 బ్యాచ్ ఇలాగే కొనసాగాలని అందరూ కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో, ఎడారి. సత్యనారాయణ. పున్నం. రామకష్ణ. రాజేశ్వరి- కొంగూరి వెంకటేశ్వర్లు. బత్తుల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రవి. మన్యంలోకేష్ కొంగూరు. రామక్రిష్ణ. తడికెలి. రాజ్ కుమార్. వందే త్రిమూర్తులు తదితరులు పాల్గోన్నారు.

# స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు ...

– జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు

బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్ లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్



లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దీవెనలతో, రాముడి ఆశీస్సులతో కేంద్రంలో మరో సారి నరేంద్ర మోదీ

గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కర పత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కి సంక్షేమ పథకాలు చేపట్టి దేశ ప్రజల మన్నన పొందారని,ప్రజల దీవెనల తో మరోసారి ప్రధాని కానున్నారని అన్నారు. మొట్టమొదటిసారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి ని చేయమే కాకుండా కేంద్రంలో 27 మంది ఓబీసీలకు మంత్రివర్గం లో స్థానం కల్పించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు.

కరోన కష్ట కాలం నుండి దేశంలోని నిరుపేదలకు ఉచితంగా రేషన్ అందిస్తుందని అన్నారు.దేశ ప్రజలందరికీ ఆయుస్మాన్ భారత్ పథకంతో 5లక్షల రూపాయలు ఉచిత ఆరోగ్య భీమా ప్రతీ పేదోడి కి అందుతుందని అన్నారు. అలాగే మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు,రైతు బందు, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370, అలాగే ప్రతి హిందువు కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం బీజేపీ తోనే సాకారం అయిందని అన్నారు.

బిజెపివస్తే రిజర్వేషన్ లు రద్దు చేస్తారనే తప్పుడు ప్రచారం చేసే కాంగ్రెస్ కు ప్రజలు



ఓటు తో బుద్ది చెప్పనున్నారని అన్నారు. కార్యక్రమం లోమండల అధ్యక్షులు నక్క కన్నారావు, సాధం లోకనాథం,శ్రీధర రామ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిలు పుగాకు పూర్ణ చందు,ఆలం సమ్మయ్య ,నల్లూరి ఉదయ్,ఎడవల్లి శేషగిరిరావు. వేణుకుమార్,చిడెం గోపి,పగడాల శ్రీధర్, సోమరాజు,ముత్తారం శ్రీనివాసచారి,బందా మధు,చింతూరి విశ్వనాథ్, బాబురావు రూంజా సుమన్,అలవాల రవి,తదితరులు పాల్గొన్నారు ,

## క్యామ మల్లేష్ గెలుపుకు బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు ప్రచారం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సరంపేట మాజీ సర్పంచ్ మాడుగుల దశరథ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల దశరథ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క యాదయ్య, ఎడ్ల రాజు, నక్క నరసింహ, పాపయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరిక

బీఆర్ఎస్ కు వరసగా షాక్ లు .....

ఉద్యమనాయకుల ఊసే లేదు....

మనోహరాబాద్



**8మే(ప్రజా గొంతుక)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి వరసగా షాక్ లు తగులుతున్నాయి. ఉద్యమనాయకుల ఊసే లేకుండా,నాయకులు,కార్యకర్తలతో సత్సంబంధాలు లేకపోవడం,తమ ఇష్టం వచ్చినట్లు మండల నాయకుల ప్రవర్తనతో చాలా మంది విసుగు చెంది బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు తెలుస్తుంది.మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ముఖ్య నాయకుడు డాక్టర్ పెంటన్న,భిక్షపతి,కాళ్ళకల్ గ్రామానికి చెందిన ముఖ్యనేత పెద్దింటి చంద్రయ్యతో పాటు వారి అనుచర వర్గం,మరి కొద్ది మంది బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో మండల నాయకుల దోరని నచ్చక పార్టీని వీడుతున్నట్లు తెలుస్తుంది.సీనియర్ నాయకులకు విలువ ఇవ్వకపోవడం మరో కారణం.త్వరలో మరింత మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని వారన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ: మండలంలోని ఇందుర్తి మేటిచందపురం గ్రామంలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకు ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, క్యామ మల్లేష్ ను గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, ఊరుపక్క నగేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అశోక్ గౌడ్, ఏరుకొండ అబ్బయ్య, అల్వాల్ రెడ్డి, దొడ్డి శ్రీను, రఘు, హుస్సేన్, అక్రమ్, భిక్షం మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేయి గుర్తుకు ఓటేయండి చామల కిరణ్ ను గెలిపించండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఓటర్ను కలిసి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్జి చామలకిరణ్ కుమార్ రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలుచేసి బడుగు బలహీన వర్గాల పక్షాన నీలబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు జక్కసుధాకర్,ఎంపీటీసీ సురుగురాజమ్మ,ఆదిమహా విష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,పందులనాగేశ్,మాజీ ఎంపీటీసీమల్కాపురంనరసింహా,సురుగుశ్రీను,రసాలజంగయ్య,పన్నాలరాజిరెడ్డి,రామాలయ చైర్మన్ దాచేపల్లిమనోహర్,చీమర్లలింగస్వామి,అత్తపురంవెంకట్ రెడ్డి, దోనూరు వెంకట్రాంరెడ్డి,బొమ్మబిక్షం,బుషిరెడ్డి నరేందర్ రెడ్డి,ఊదరిరమేశ్, పులిగిల్లరాము, బొమ్మ రాములు,చీమకండ్లశ్రీను, ఆదిమూలం శ్రీను, సిఎచ్ సాయి తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

రైతులను ఓట్ల కోసం వాడుకోవద్దు

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరించడంలో పూర్తిగా విఫలం చెందింది. రైతులు మద్దతు ధర లేక మధ్యవర్తుల చెంతకు వెళ్ళి వారి ధాన్యం అమ్ముకోలేక మార్కెట్ తీసుకెళ్తే కొనే వాళ్ళు లేక నానతంటాలు పడుతున్నారు. పది సంవత్సరాల కాలం పాటు కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహకరించి ఉచిత కరెంటు గానీ, అదే విదంగా మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విదంగా రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలని రైతు బంధు ద్వారా అన్ని సౌకర్యాలు సమకూర్చినందుకు రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం పండించిబడుతావుంది. అట్టి ధాన్యాన్ని రైతులు మార్కెట్ లో అమ్ముకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరో ప్రక్క ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించే పరిస్థితిలో లేదు. ఇటీవల గత రెండు మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి ముద్దై కొనుగోలు దారులు ధాన్యం కొనడానికి ముందుకు రావడం లేదు. దానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ముందుకు వచ్చి వెంటనే కొనుగోలు చేయాలి, అదే విదంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు అదనంగా బోనస్ 500 చెల్లించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కేవలం ఓట్ల కొరకు వాడుకొని వాళ్ళని ఇబ్బందీపాలు చేసినందుకు పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు వాళ్ళకి తగిన గుణపాఠం చెప్తారు.

## అరుణమ్మకు మద్దతుగా జన ప్రభంజనం




కేశంపేట్ మండలంలో అరుణమ్మ భారీ ర్యాలీలో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవర్దన్ రెడ్డి, బాబయ్య

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి


మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థి శ్రీమతి అరుణమ్మ కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడ, ఇప్పలపల్లి,కేశంపేట్, కొత్తపేట్ గ్రామాల్లో ఉదృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రజలు వేలాదిగా తరలి వచ్చి అరుణమ్మ స్వాగతం పలకడం జరిగింది.ఈయొక్క ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.వారితో పాటు శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు.




# శంషాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / (తెలంగాణ బ్యూరో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్స్ మంగళవారం ఉదయం శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్, జలపల్లి నరేందర్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శంషాబాద్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్, రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన, స్రవంతి శ్రీకాంత్ రెడ్డి కౌన్సిలర్, బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ కౌన్సిలర్,శ్రీకాంత్ యాదవ్ కౌన్సిలర్, బద్రు నాయక్ కౌన్సిలర్ మస్రత్ జహ, తాజ్ ఉద్దీన్ బాబా, కౌన్సిలర్స్ నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రంజిత్ రెడ్డిని చేవెళ్ల పార్లమెంటుకు భారీ మెజార్టీతో గెలిపించాలని శంషాబాద్ మండలంలోని అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు మాట్లాడుతూ సొంతింటికి వచ్చినట్లుందని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# వినోద్ రావు తాండ్ర ప్రజాసేవకే అంకితం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

వినోద్ రావు తాండ్ర గారు ప్రజాసేవకు, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. రాముడి సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడిన వంశం వారిది. వీరి స్వగ్రామం కొత్తగూడెం – భద్రాద్రి జిల్లా ముల్కలపల్లి మండలం తిమ్మంపేట.

1930లలో వినోద్ రావు గారి తాత గారు సుదర్శన్ రావు భద్రాచలం రాములవారి ఆలయానికి ట్రస్టీ గా ఉండేవారు. ఆ హోదాలో ముత్యాల తలంబ్రాలు సమర్పించే వారు. వారు ఆ రోజుల్లోనే మున్షీ వరకు చదివారు.


వినోద్ రావు గారి తండ్రి కృష్ణారావు గారు వకీల్ రావు గారి గా పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా జిల్లాలో పేరు పొందారు. వీరి పెదనాన్న గారు టీ వీ నరసింహా రావు గారు జడ్జి గా పనిచేశారు.

వినోద్ రావు గారు ఇంటర్ వరకూ పాల్వంచలో చదువుకున్నారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేట్. అమెరికా లో మంచి ఉద్యోగం చేసినా, స్థిరపడడానికి మంచి అవకాశం ఉన్నా మాతృ భూమి మీద ప్రేమతో, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తిరిగివచ్చారు.

వినోద్ రావు గారు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్ గా పలు స్వచ్ఛంద సంస్థ లలో ఉన్నత బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు. ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో ఉంటూనే 2015 నుంచి 2021 వరకూ ఏకలవ్య ఫౌండేషన్ తరఫున విద్య, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం వంటి రంగాల్లో సేవలందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో వారి నాయకత్వంలోని ఫౌండేషన్ అద్భుతమైన సేవ చేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా లో గిరిజనుల అభ్యున్నతి కోసం చేసిన కృషి పలువురి ప్రసంశలు అందుకుంది. ప్రత్యేక విద్యా కార్యక్రమం ద్వారా రెండు రాష్ట్రాల్లో 24 జిల్లాల్లో బడుగు, బలహీన, నిరుపేద కుటుంబాలకు సేవ చేస్తున్నారు.

డాక్టర్ రామానాయుడు ఏకలవ్య ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ గా 2017 నుంచి జనవరి 2024 ఆయన అందించిన అద్భుత సేవలు ప్రశంసలు అందుకున్నాయి.

ముప్పేట దాడికి గురవుతున్న హిందూ సమాజ సేవకు వీరు నడుం బిగించారు. నరేంద్ర



మోడీ గారి నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకు పోవడంతో స్ఫూర్తి పొంది, ఈ మహా క్రతువులో తన వంతు పాత్ర పోషించేందుకు, ప్రత్యక్ష రాజకీయాల ద్వారా ప్రజా సేవ కొనసాగించేందుకు ఉత్సుకతతో ఉన్నారు.

## స్టిల్ డెవలప్మెంట్ కల్పించి ఉద్యోగ అవకాశాలు.కల్పిస్తాం

**యువత దేశానికి పట్టుకొమ్ములు**

**యువగలం. సమ్మేళనంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు**

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా బుధవారం.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మనాయక.కళ్యాణ మండపంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యువగలం సమావేశం నిర్వహించినారు అనంతరం ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.యువకులు, మహిళలు మద్దతు లేకపోతే ఏ పార్టీ మనుగడలోకి రాదని యువకులు దేశానికి పట్టుకొమ్మలని కొనియాడారు. యువకులు, మహిళలు ఓటు వేసి ఆదరిస్తేనే పదవి దక్కుతుందని స్పష్టం చేశారు. మతం పేరుతో ఓట్లు అడగడం సహేతుకం కాదని ఆయన హితవు పలికారు. మతం, కులం పేరుతో విద్వేషాలు రగిలించాలని యత్నిస్తున్న పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలకు పూనుకుంటానని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీ పార్కు ఏర్పాటు చేసి తద్వారా యువకులకు ఉద్యోగాలు, ఉపాధి మార్గాలను కల్పిస్తానని అన్నారు. సామాన్యులకు ఉన్నత వైద్యం అందించడానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని పునరుద్ఘాటించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆరెస్ కనుమరుగు కావడం తథ్యమని చెన్నూర్ ఏమ్మెల్యే వివేక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందని ఆయన



అన్నారు. నరేంద్రమోదీ దేశ సంపద, వనరులను అంబానీ, ఆధానీలకు కట్టపెడుతున్నాడని ధ్వజమెత్తారు. మోదీ హయాంలో నిత్యా వసర సరుకుల ధరలు, చమురు, వంట గ్యాస్, వంట నూనెల ధరలు ఆకాశానికి ఎగురాయనని ఎద్దేవాచేశారు. నాకుమారుణ్ణి ఎన్నికల్లో గెలిపించేందుకు దీవెనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువకుల అండ కాంగ్రెస్ కు పుష్కలంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. ఎన్నికల్లో యువకుల పాత్ర ఎంతో ఉందని ఆమె గుర్తు చేశారు. యువకుడునైన తనను గెలిపిస్తే అన్నివిధాలుగా యువతకు అండగా నిలుస్తానని పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ హామీ ఇచ్చారు. ఈసమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్టిల్ డెవలప్మెంట్ కల్పించి ఉద్యోగ అవకాశాలు.కల్పిస్తాం







**యువత దేశానికి పట్టుకొమ్ములు**

**యువగలం. సమ్మేళనంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా బుధవారం.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మనాయక.కళ్యాణ మండపంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యువగలం సమావేశం నిర్వహించినారు అనంతరం ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.యువకులు, మహిళలు మద్దతు లేకపోతే ఏ పార్టీ మనుగడలోకి రాదని యువకులు దేశానికి పట్టుకొమ్మలని కొనియాడారు. యువకులు, మహిళలు ఓటు వేసి ఆదరిస్తేనే పదవి దక్కుతుందని స్పష్టం చేశారు. మతం పేరుతో ఓట్లు అడగడం సహేతుకం కాదని ఆయన హితవు పలికారు. మతం, కులం పేరుతో విద్వేషాలు రగిలించాలని



యత్నిస్తున్న పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలకు పూనుకుంటానని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీ పార్కు ఏర్పాటు చేసి తద్వారా యువకులకు ఉద్యోగాలు, ఉపాధి మార్గాలను కల్పిస్తానని అన్నారు. సామాన్యులకు ఉన్నత వైద్యం అందించడానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని పునరుద్ఘాటించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆరెస్ కనుమరుగు కావడం తథ్యమని చెన్నూర్ ఏమ్మెల్యే వివేక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందని ఆయన అన్నారు. నరేంద్రమోదీ దేశ సంపద, వనరులను అంబానీ, ఆధానీలకు కట్టపెడుతున్నాడని ధ్వజమెత్తారు. మోదీ హయాంలో నిత్యా వసర సరుకుల ధరలు, చమురు, వంట గ్యాస్, వంట నూనెల ధరలు ఆకాశానికి ఎగురాయనని ఎద్దేవాచేశారు. నాకుమారుణ్ణి ఎన్నికల్లో గెలిపించేందుకు దీవెనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువకుల అండ కాంగ్రెస్ కు పుష్కలంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. ఎన్నికల్లో యువకుల పాత్ర ఎంతో ఉందని ఆమె గుర్తు చేశారు. యువకుడునైన తనను గెలిపిస్తే అన్నివిధాలుగా యువతకు అండగా నిలుస్తానని పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ హామీ ఇచ్చారు. ఈసమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేశ్ ను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలి



**/ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్**

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్ ను భారీ మెజారిటితో గెలిపించాలని చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ కోరారు చౌటుప్పల్ మండలం దర్మోజీ గూడెం గ్రామములో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.ప్రతిఒక్క ఓటర్ను చైతన్యపరుస్తూ బిఆర్ఎస్ పార్టీకి అత్యదికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని అన్నారు.కొందరు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం వేరే పార్టీలోకి వెళ్లినంత మాత్రాన ఏమికాదని, అదర్యపడొద్దని అన్నారు.అందరికీ పార్టీ ఆండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దిటిబుచ్చిరెడ్డి,మండలప్రధానకార్యదర్శిడిల్లిమాధవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బత్తులసింహాద్రి,అంకిరెడ్డి గూడెంమాజీ సర్పంచ్ మల్లేశ్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు జంగంనవీన్,యూత్ అధ్యక్షులుయముడాలసాయి,చే రాఘవేంద్రచారి,ఎంగలి రవీందర్ రెడ్డి, పిసాటిభూపాల్ రెడ్డి,గుమగంటిశంకర్,సామిడి భాస్రెడ్డి,శ్రీనివాస్,నర్సిరెడ్డి,శ్రీశైలం,మల్లేశ్,నరసింహా,రమేశ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

చిన్ననాటి బాల్య మిత్రునికి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న బాల్యమిత్రులు అందరూ కలిసి 26,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్నేహితునికి అందించిన. బాల్య మిత్రులు. చర్ల మండలం గొంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బయ్యా రాజారావు కడుపులో నొప్పి వస్తుందని డాక్టర్ సంప్రదించగా డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి పేగు ఇన్ఫెక్షన్ అయిందని వెంటనే ఆపరేషన్ చేయాలని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వలన ఎవరిని సహాయం అడగలేక దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న 1990- 91 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరూ మా స్నేహితులలో ఒకరైన భయ్యా రాజారావుకి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకొని అతనికి ఆర్థిక సహాయాన్ని అందజేసి స్నేహితులంటే ఇలా ఉండాలి అని అందర్నీ ఆలోచింప చేశారు. ఇలానే మా స్నేహితుల్లో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా మా స్నేహితులందరం సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడారి. సత్యనారాయణ, పున్నం. రామకృష్ణ, కొంగూరి, వెంకటేశ్వర్లు, గుంటుపల్లి. రవి, వందే. త్రిమూర్తులు, భత్తుల. వెంకటేశ్వర్లు, మన్యం.లోకేష్, తడికెల. రాజ్ కుమార్, కొంగూరి. రామకృష్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించండి . ఐ కృష్ణ





ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం

బిజెపి అంటేనే మతాల పేరిట మంటలు–బిజెపితో పొంచి ఉన్న పెను ప్రమాదం

కార్పొరేట్ల సేవకుడు ప్రధాని మోదీ

రానున్న దేశ వ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం (ఐఎఫ్టియు)

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ, కృష్ణ సింగరేణి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అర్జీ టు , ఆర్జీ త్రీ ఏరియాలోని పలు పరిస్థలాల వద్ద, కార్యాలయాల వద్ద కార్మికులను కలిసి కరపత్రాలను పంచుతూ పార్లమెంట్ ఎన్నికలు, కార్మిక వర్గానికి లాభనష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఐ, కృష్ణ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో నడుస్తున్న ఈ పది సంవత్సరాల పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజలు, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిగా మోదీ చేతిలో కీలుబొమ్మల మారిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను సర్వనాశనం చేస్తూ ,ప్రైవేటీకరణను వేగిరం చేశారని ఆయన గుర్తు చేశారు. కార్మిక వర్గానికి కనీస హక్కులు కూడా ఉండకుండా చేయడంలో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, నాలుగు కోడ్లను తీసుకువచ్చారన్నారు. ఈ మరో దఫా మోది నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలో ఉంటే కార్మికులు మరింత నిర్బంధాలకు, నియంత నిర్ణయాలకు చితికిల పడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అశోక్, ఎస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా విద్యుత్ శాఖ పనితీరు



కరెంటు లేక అల్లాడిపోతున్న చేవెళ్ల ప్రజలు.
ఇబ్బందులలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు
చేవెళ్ల వాస్తవ్యులు (రైతు) మల్గారి నరోత్తమ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

చేవెళ్ల మండల విద్యుత్తు శాఖ సిబ్బంది పనితీరు మరి అధ్వానంగా, భధకంగా నిర్లక్ష్యంగా తయారయిందని చేవెళ్ల వాస్తవ్యులు మల్గారి నరోత్తమ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా ఉందనడానికి సాక్ష్యం మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలు కావస్తోంది సుమారు 23 గంటల వ్యవధి ఒకప్పటి తాలూఖా కేంద్రం, ప్రస్తుతం మండల కేంద్రమైన చేవెళ్లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేవెళ్ళ కేంద్రంలో గత 23 గంటల నుండి అల్లాడి పోతున్న ప్రజలు చాలా ఇండ్లలో బాలింతలు, పసిపిల్లలు మరీ ఇబ్బంది చెందుతున్నారన్నారు. ఎక్కడ కరెంటు స్తంభాలు పాతవైనవి చూసుకోలేని, వైర్లు డీల అయినా గమనించలేని పరిస్థితులలో వారు పనితీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 శకంలో కూడా చాలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ 23 గంటలు కావస్తోన్నా సరి చేయలేక పోవడం విద్యుత్తు శాఖ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్య వైఖరికి సిగ్గుచేటు అన్నారు.

## నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కావాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు 30,31,34,35,37,38 బూత్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ విచ్చేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని మరియు మోదీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి ఒక్క ఓటరుకు వివరంగా వివరించడం జరిగింది. మోదీ దేశంలో ఉన్న నిరుపేదల కొరకు ఉచ్చితంగా మరో ఐదు సంవత్సరాలు రేషన్ బియ్యం అందించడం జరుగుచున్నదని అన్నారు. అలాగే ముస్లిం మహిళల కోసం త్రిబుల్ తలాక్ తీసుకురావడం జరిగింది. చేతి వృత్తులు చేసుకునే నిరుపేదల కొరకు విశ్వకర్మ యోజన పథకంతో ఆర్థిక రుణం అందించడం జరుగుతుందని అన్నారు. దేశం సస్య శ్యామలంగా ఉండాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలని అలాగే భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపిఅభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ను అత్యంత ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కంచర్లగోవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ దూడలభిక్షంగౌడ్,జిల్లా కార్యదర్శి తుల జంగయ్యగౌడ్,గుజ్జులసురేందర్ రెడ్డి, పోలోజుశ్రీధర్ బాబు, ఉడుగు వెంకటేశంగౌడ్,అలెచిరంజీవి, దాసోజుభిక్షమాచారి,ఉబ్బు బుచ్చయ్య,వనందనంజయ,కాసులవెంకటేశంగౌడ్,కట్టకృష్ణ, గోషిక పురుషోత్తం, గోషికనీరజ,ముత్యాల భూపాల్ రెడ్డి,బడుగుకృష్ణ, గోషికధనుంజయ,సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా ప్రయోజనాల కొరకు పనిచేసే ప్రజాప్రతినిధులు కావాలి ఢిల్లీ గులాముగిరుల మనకొద్దు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలో బుధవారం తురుబాక, రామకృష్ణాపురం, బండారుగూడెం, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా ఉపాధి హామీపనులు చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నిత్యంప్రజా క్షేత్రంలో ప్రజాలకొఱకు పనిచేస్తూ ప్రజలసమస్యలపై చట్టసభలలో ప్రజల పక్షాన మాట్లాడే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని గత ఐదు ఏండ్లలో మన మహాభూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి మలోత్ కవిత గారు పార్లమెంట్ లో గౌరవ తెలంగాణా మాజిముఖ్య మంత్రి తెలంగాణా రాష్ట్ర సాధకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సూచనలు సలహాల తోటి పార్లమెంట్ లో తెలంగాణ లో పండిన ధాన్యం కొనుగోలు పై కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వెతిరేకంగా పార్లమెంట్ లో పలుమార్లు నిరసన తెలిపారని ధాన్యం కొనే వరకు తెలంగాణా రైతుల పక్షణా పోరాడి ధాన్యం కొనుగోలు చేసేవిధంగాపోరడరని అదేహెవిధంగా పార్లమెంట్ లో మహిళ బిల్లు కొరకు పలుమార్లు పార్లమెంట్ లో మాట్లాడారని అందుకే ప్రజలకొఱకు చట్టసభలలో మాట్లాడే వారినే మనం ఎన్నుకొని ఓటువేసి గెలుపించు కునే బాధ్యత మన అందరిపై ఉన్నదని అందుకే ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ మహాభూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి మాలోతు కవిత గారి ఎన్నికల గుర్తు కారు గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలోదుమ్ముగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, తురుబాక మాజీ సర్పంచ్ భూక్య చందు.పార్టీ యూత్కమిట్ నాయకులు కుమ్మరికుంటా సూర్య, మోతుకురి షెడ్రాక్, బొల్ల రవీంద్ర, బూడిద పుల్లారావు, బురం భూపతి, చెలికాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమలుకాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం





- ప్రభుత్వం పై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత
- పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మరియు మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

అమలు కానీ హామీలను గుప్పించి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో, ఎలిగేడు మండలకేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్ లో మరియు జూలపెల్లి మండలకేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వర్ మరియు జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధు మాట్లాడుతూ,, ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపించారని మహిళలకు 2500 ఇస్తామని కళ్యాణ లక్ష్మీ - షాదీ ముబారక్ తులం బంగారం అందిస్తామని చెప్పి తుస్సు మనిపించారని విద్యార్థినిలకు లాప్టాప్ లు స్కూటీలు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నెలకు 4000 రూపాయలు అందిస్తామని రైతు రుణమాఫీ రెండు లక్షల రుణం అందిస్తామంటూ రైతులకు బోనస్ చెల్లిస్తామని అనేక వాగ్దానాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కళ్యాణ లక్ష్మీ - షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు ప్రతి ఒక్క పథకాన్ని ఎత్తివేసి పాలన కొనసాగిస్తున్నారని ప్రతిపక్షంగా ఉండి ప్రశ్నిస్తే గుడ్లు పీకుదాం పేగులు మెడలేసుకుంటాం అంటూ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కి తగిన విధంగా ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు ప్రపంచ దేశాలు మెచ్చుకునే స్థాయికి మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గారు రాష్ట్రాన్ని తీసుకువెళ్లి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించారన్నారు పెన్షన్లు 4000 ఇస్తామని చెప్పి పెన్షన్ అందించిన దాఖలాలు లేవని కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో 7500 కోట్ల రూపాయలను అందించేందుకు సిద్ధంగా ఉంచితే అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు అధికారం చేపట్టి బినామీ కాంట్రాక్టర్లకు అందించారని ఎద్దేవ చేశారు తిరిగి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించి ఢిల్లీలో తెలంగాణ వాదాన్ని వినిపించాలని కోరారు మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించేందుకు బస్సు యాత్ర చేపడితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మంగళహారతులు బూడిది గుమ్మడికాయలతో స్వాగతిస్తూ తిరిగి కేసీఆర్ నాయకత్వమే కావాలని ముక్తకంఠంతో నినాదిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని కోరుకోలేదన్నారు. గతంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని అప్పుడు సంక్షేమ పథకాలు అమలుపరిచిన దాఖలాలు లేవని ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అయినా అమలు పరచారా అని అన్నారు ప్రజలు నిరాశ, నిస్పృహలతో ఎటువంటి సంక్షేమంలేక వారి జీవితాలలో చీకటి అలుముకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్14 ఏళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.రాష్ట్రంలో రైతాంగం సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.వృద్ధులకు, వికలాంగులకు రూ. 4 వేల పెన్షన్, వితంతువులకు రూ. 2 వేల పెన్షన్, నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు రూ.1,00,116 లు, దళితుల సంక్షేమం కోసం దళిత బంధు తదితర పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసిఆర్ కృషి చేశారన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెన్షన్ రూ.4000, రైతుబంధు రూ.15000, ప్రతి ఆడపడుచుకు రూ.2500, క్వింటాల్ కు బోనస్ రూ.500, రూ.500 లకే గ్యాస్ కనెక్షన్ లాంటి హామీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ చేయలేదన్నారు. దొంగ మాటలతో దొంగ హామీలతో అమాయక ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరోపించారు.ఉపాధి హామీ కార్మికుల సంక్షేమం కోసం మీ కొప్పుల ఈశ్వర్ ఎప్పుడు మీ వెంటే ఉండి కృషి చేస్తారన్నారు ఇటీవలికాలంలో రైతాంగం పంట నష్టపోయినప్పుడు రైతుకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు కేసిఆర్ బస్సు యాత్రకు వచ్చిన విశేష స్పందనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం 20 లక్షల ఎకరాలకు గాను 15 వేల ఎకరాలకు, ఎకరాకు రూ.10 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు రాష్టంలో ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదం మేరకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ బరిలో ఉన్నానని ఈ నెల 13 న.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కొప్పుల ఈశ్వర్ గెలిచినప్పుడే ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి,దొంగ హామీల కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,, ఆదరించి అభిమానించే నాయకులకు అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు రానున్న రోజుల్లో కార్యకర్తలకు ప్రజలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీ ఒకటేనని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్, జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్,ఎంపీపీ లు, మండల పార్టీ అధ్యక్షులు ,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ లు,సింగిల్ విండో చైర్మన్లు,వైస్ ఎంపీపీ లు, మాజీ ఏఎంసి - పిఎసిఎస్ ఛైర్మెన్ లు ,పట్టణాధ్యక్షులు,గౌరవ కౌన్సిలర్ లు,ఎంపిటీసీ లు,మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పలువురు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో కానరాని కారుణ్యం

యాజమాన్య ప్రకటనలు ప్రగల్బాలకే పరిమితం-

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) మే 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి నాయకత్వం సింగరేణి ప్రాధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. వారి దృష్టికి కొన్ని సమస్యలు రావడం జరిగింది.

సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగుల సేవలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. యాజమాన్యం సంక్షేమానికి పెద్దపీట వేసామని ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఎక్కడ పట్టి వెతికిన కానీ కార్మికుల పట్ల రోగులపట్ల కానరాని సంక్షేమం. కార్మికులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక అహర్నిశలు కష్టించి తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణికి లాభాల సిరులు కురిపిస్తుంటే యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని ప్రకటనలకే పరిమితం చేసి కార్మికుల ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపుతుంది. కార్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సిన అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉంది.

సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం మరియు సౌకర్యాలు అందక నానయాతన పడుతున్నారని క్యాజువాలిటీలో అత్యవసర చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగులకు వారు వచ్చిన వాహనం నుండి దిగి డాక్టర్ వద్దకు వెళ్లడానికి కనీసం స్ట్రేచర్, వీల్ చైర్ సౌకర్యం కల్పించడం లేదని క్యాజువాలిటీ అడ్మిట్ అయిన రోగులు, కాలకృత్యాలు లేబరేటరీ శాంపిల్స్ ఇవ్వడానికి స్వీపర్ కూడా అందుబాటులో లేకుండా ఉంది. తాజాగా ఒక రోగి మూత్ర పరీక్ష కొరకు శాంపిల్ తీయడానికి స్వీపర్ లేక రోగి యొక్క అటెండర్ తోనే స్వయంగా మూత్రం సేకరించిన శాంపిల్ను పరీక్ష నిమిత్తం పంపడం ప్రధానాస్పత్రి నిర్వహణ తీరు ఎంత బాగుందో యాజమాన్యం తెలియజేయాలని సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు అంతేకాక ఓపి లో పేషెంట్స్ చికిత్స కొరకై వచ్చి గంటల తరబడి క్యూలో మందులు తీసుకోవాల్సి వస్తుంది. సరైన సంఖ్యలో ఫార్మసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలంలో ఓపిలో రోగులు త్రాగడానికి మంచినీటి సదుపాయం కూడా లేదు. ఆసుపత్రిలో కోతుల కుక్కల సంచారం బజార్ను తలపిస్తుంది. ఇకపోతే ఐఎంఈ పి ఎం ఈ లకు అన్ని ఏరియాల నుండి కార్మికులు ఫిట్నెస్ కోసం వస్తుంటారు. వారికి ఇక్కడ చుక్కలు కనపడుతున్నాయి, ఇక్కడ సరైన రిపోర్ట్స్ రాక వారిని వారాల తరబడి తిప్పుతూ అవసరం లేకుండా నిమ్స్ మరియు ఇతర కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి నరకం చూపిస్తున్నారు. రోగాలు లేని వారికి రోగాలు ఉన్నాయని తిప్పుతున్నారు. రోగుల బాత్రూమ్స్ యూరినల్స్ పడకలు ఎంతో అపరిశుభ్రంగా ఉండి వాటిని వాడలేని విధంగా తయారయ్యాయి. రిఫరల్ ద్వారా కార్పొరేట్



ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు అక్కడి డాక్టర్లు రాసిన మందులు ఇక్కడ ఇవ్వరు వాటి స్థానంలో సబ్సిట్యూట్ మందులు ఇస్తారు అవి సరిగా పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారు, అవి కూడా నాణ్యతలేని ఎల్వన్లో కొనుగోలు చేసిన మందులు. అదేవిధంగా అంబులెన్సులు అందుబాటులో ఉండవు, ఒక్కో దాంట్లో ఇద్దర్ని పంపుతున్నారు, ఉన్నవాటికి ఏసీ సౌకర్యం లేక రోగులు అవస్థలు పడుతున్నారు. పర్మనెంట్ డాక్టర్ల స్థానంలో కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారు వారు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రధానాస్పత్రి కార్మికులకు వారి కుటుంబాలకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఏం భరోసా ఇస్తుందని వంగా వెంకట్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు వేలకోట్ల రూపాయలు లాభాలు కూడపెడుతున్న కార్మికులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలని మరియు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సేవలను మెరుగుపరచకపోతే తొందర్లోనే ఒక ప్రణాళికను రూపొందించి పెద్ద ఎత్తున అన్ని ఏరియాలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కొత్తగూడెం ఏరియా సెక్రటరీ వి మల్లికార్జునరావు శ్రీనివాస్ క్రిస్టఫర్ తోటరాజు లక్ష్మీనారాయణ రత్నం శాంతి కుమార్ తదితరులు ఉన్నారు

ప్రజా గొంతుక
గురువారం 9 మే 2024

# ఏడవ వసంతంలోకి అడుగుపెడుతున్న శ్రీనృసింహసేవా వాహిని

## మన్యంలో సేవలు చేస్తూ పేదోళ్ల పెద్దకొడుకుగా నిలిచిన నృసింహ సేవా వాహిని వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి...... పల్లెల్లో ఆయన పాదం మోపితే చాలు అని మురిసిపోయే వాళ్ళు ఎందరో

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ప్రస్తుతం ఉ భయ తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశ నలుమూలల ఆపద అంటే అందరికీ కన్నతల్లిలా ఆదరిస్తూ, సేవలందిస్తున్న మహర్షి డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఎంతోమంది, తమ కన్నబిడ్డగా ఆదరిస్తూ ఉన్నారంటే ఆ మహాత్ముడు చేస్తున్న సేవలు అనేకం.భద్రాచలంలోని అహోబిల మఠం లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సన్నిధిలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తూ మన్యం లో ఎన్నో వ్యత్యాసాలను చవిచూసి మార్పు తేవాలనే సంకల్పంతో అందరూ సమానమేనని రామానుజ సిద్ధాంతాన్ని మన్యంలో విస్తరింపజేస్తున్న కలియుగ మహర్షి డా. కృష్ణ చైతన్య స్వామి. సమాజసేవే పరమావధిగా శ్రీ నృసింహసేవా వాహిని అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఆరు వసంతాలు నిండి ఏడవ ఏడవ వసంతంలోకి అడుగుపెడుతున్న శు భతరుణంలో భాగంగా సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో కొన్ని.

సంస్థ స్థాపన దాని ముఖ్య ఉద్దేశ్యం....

ప్రతి రోజు ఆలయానికి వచ్చే ఒక భక్తుడుకి అత్యవసర నిమిత్తం ఇంజక్షన్ ఇస్తే తప్ప మనిషి ప్రాణానికే ప్రమాదం అని చెప్పినప్పుడు, ఆ కుటుంబం వెతుక్కుంటూ డా. కృష్ణ చైతన్య స్వామిని కలవడంతో కొద్దిమంది భక్తుల సహకారం తో తీసుకున్న నిర్ణయమే నృసింహ సేవా వాహిని అనే సంస్థకు పునాదులు వేసింది.

ఆయన అందరిలా కాదు ఆయన సేవలకు హంగులు ఆర్భాటాలు ఉండవు కష్టం వస్తే వెంటనే స్పందించే గుణం తప్ప కులంతో పనిలేదని అందరూ సమానమే అని చాటి చెబుతున్న యోధుడు ఈ గురు పుంగవుడు.

వారు చేస్తున్న సేవల్లో కొన్ని...

పురాతన ఆలయాల పునరుద్ధరణకు కంకణం.

అనేక పురాతన ఆలయాలు ధూప దీప నైవేద్యాలు నోచుకోక మూసివేస్తున్న సందర్భంలో అనేక ఆలయాలను తెరిపించి వాటికి ధూపదీప నైవేద్య సామాన్లను అందించి శిథిలావస్థలో ఉన్న అనేక ఆలయాలను పునరుద్ధరించడం జరిగినది.ప్రతినిత్యం గ్రామాలలో పర్యటన చేస్తూ శిధిలావస్తలో ఉన్న అనేక ఆలయాలకు పూర్వ వైభవాన్ని తెచ్చి సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా తన సైన్యాన్ని నడిపిస్తున్న ఆ లక్ష్మీనరసింహుడు పంపిన రథసారథి ఈ చైతన్య స్వామి....

అందరూ సమానమే నని బిక్షాటన కార్యక్రమం.....

తాను చదువుకునే రోజుల్లో కళ్ళారా చూసిన సంఘటనలు ఎన్నో వారిని కలచి వేశాయని ఆ రోజుల్లో అగ్రహారం లోకి నిమ్న కులస్తులు రాకూడదు అనే నియమం ఉండేదని ఈ విదానం పోవాలనే సంకల్పం తో కుల గోడల్ని కూలద్రోయాలని లోకంలో అందరూ సమానమేనని చాటి చెప్పడానికై రామానుజ వారసునిగా మన్యం లోని హరిజన,గిరిజన గ్రామాల్లో భిక్షాటన చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కృష్ణ చైతన్య స్వామి.

దళిత పూజారిని : భుజాలపై ఎత్తుకుని ఆలయ ప్రవేశం చేపించడం....

నిజంగా లోకంలో దళితులను బడికి,గుడికి దూరంగా ఉంచడం ఎన్నో గ్రామాలలో చూస్తూనే ఉన్నా%శీ% సమాజంలో ఈ వర్ణ వ్యవస్థ తొలగాలని అందరూ సమానమే నని లోకానికి చాటి చెప్పడానికై దళిత పూజారిని భుజాలపై ఎత్తుకొని ఆలయ ప్రవేశం చేపించి ఔరా అనిపించారు ఈ గురుపుంగవుడు.ఎంతో మంది బెదిరింపులు చేసినా మనిషిని మనిషిగా చూడలేని మనం భగవంతుణ్ణి ఎలా చూడగలం అని ఎదిరించి దళితున్ని భుజాలపై ఎత్తుకొని రంగనాధ ఆలయ ప్రవేశం చేపించారు ఈ చైతన్య స్వామి.

కరోనా కష్టకాలంలో కన్నతల్లిలా సేవలందించిన నృసింహ సేవా వాహిని .

కరోనా ప్రపంచాన్నే ఉలిక్కిపడేలా చేసింది.ఎంతో మంది భయం తో కూలి పనికి కూడా పిలవడం లేదని అన్నం లేక ఎన్నో హరిజన గిరిజన పల్లెలు ఆకలికి అల్లాడుతున్నాయని తెలిసి ప్రతినిత్యం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న నృసింహ సేవా వాహిని సభ్యులకు విషయాన్ని చెప్పగానే ఎంతో మంది నృసింహ భక్త కుటుంబ సభ్యులు ప్రతి నిత్యం కొన్ని లక్షల మందికి రాత్రింబవళ్లు లెక్క చేయకుండా అన్నం వండి వడ్డించడం జరిగినది.వందల గ్రామాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆపత్కాలంలో కన్నతల్లిని మరిపించినది ఈ సంస్థ

గూడు చెదిరిన కుటుంబాలకు కొండంత అండగా......

దేవుడు ఉన్నాడో లేదో ఎవరికి తెలియదు ఒక్కొక్కరు ఒక్కో పేరుతో పిలుస్తూ వారి వారి పద్ధతులలో పూజిస్తూ ఉంటారు కానీ మనం ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న వారే నిజమైన దేవుడు. అటువంటి మానవత్వం పరిమళించిన సువర్ణ పుష్పం సంస్థ వ్యవస్థాపకులు ఈ కృష్ణ చైతన్య స్వామి. దానవాయిపేట గ్రామం చర్ల మండలంలో అన్య ధర్మాన్ని ఆచరిస్తున్న రెండు గిరిజన కుటుంబాలుకు చెందిన రెండు పూరిల్లు లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని, వారు కట్టుబట్టలతో చెట్టు కింద చిన్నపిల్లలతో గోస పడుతున్నారని తెలుసుకొని మతం కాదు మానవత్వం ముఖ్యమని వారికి నెలకి సరిపడా నిత్యవసర సరుకులు ఇచ్చి రేకుల ఇంటిని నిర్మాణం చేపించి ఇచ్చింది నృసింహ సేవా వాహిని

వరదల సమయంలో మనుషులతో పాటు మూగజీవాలకు కూడా ఆహారం అందజేత....

కొన్ని లక్షల మందికి వరదల సమయంలో కరోనా మరియు కష్టకాలంలో అన్నప్రసాదాన్ని అందించి, ఆకటి కడుపులతో ఉన్న ఎంతోమందికి కన్నతల్లిలా సేవలందించింది ఈ సంస్థనే.ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక గ్రామాలు నీట మునిగిపోతే పడవల ద్వారా వెళ్లి









గుట్టల ప్రాంతంలో తలదాచుకున్న ఎంతోమంది బాధితులకు సుమారు 17 రోజులపాటు మూడు పూటలా అన్నం వండి వడ్డించిన అన్నపూర్ణేశ్వరి ఈ నృసింహ సేవా వాహిని సంస్థ. దాతల సహకారంతో 120 ట్రాక్టర్ల గడ్డి కొని పశువులకు గ్రాసాన్ని అందించడం జరిగినది.ఆనాడు మదిలో మెదిలిన ఆలోచనే భద్రాద్రి దివ్య క్షేత్రంలో నిత్యాన్న ప్రసాద నిలయాన్ని మరియు గోశాలను ఏర్పాటు చేయడానికి పునాదులు వేసింది.

ప్రతిరోజు పేదలకు వృద్ధులకు అన్న ప్రసాద వితరణ..

సుదూర ప్రాంతాల నుండి రామ దర్శనానికి వస్తున్న అనేకమంది ఆహారం కొరకు ఇబ్బంది పడుతున్నారని, సమయానికి రామాలయంలో టికెట్ తీసుకోకపోతే వారికి అన్న ప్రసాదం అందడం కష్టంగా ఉంటుందని రామసేవలో మన వంతు సేవ చేయాలి అనే దృఢ సంకల్పంతో ప్రారంభించిన ఓ మహా యజ్ఞమే భద్రాచలం లో నిత్యాన్న ప్రసాద వితరణ.

సకల దేవతా స్వరూపమైన గోవులను సంరక్షించాలి

గోవు యొక్క గొప్పతనాన్ని లోకానికి చాటి,గోవుని సంరక్షించుకోవాలనే దృఢ సంకల్పంతో అంగరంగ వైభవంగా భారీ గోశాలను నిర్మాణం చేసిన గోపాలుడు డా. కృష్ణ చైతన్య స్వామి, వేసవికాలంలో మన్యం లో గోరక్షణ కొరకు నీటి తొట్టెలు కట్టించి నీళ్లు నింపుతూ మూగజీవాలకు దాహార్తిని తీరుస్తున్నది ఈ మహాత్ముడే.

ఇన్ని సేవలు చేసే శక్తి ఎలా వచ్చింది ....

ఇన్ని సేవలు చేస్తున్నది ఓ సాధరణ పూజారి ఆయనకు శక్తినిచ్చేది ఏంటో నని ఎంతోమందికి వస్తున్న సందేహం. ఆ శక్తినిచ్చేది ప్రతినిత్యం వారు ఆరాధించే కల్ప వృక్ష నారసింహ సాల గ్రామమే. సుమారు 750 సంవత్సరాలనుండి తరతరాలుగా ఆరాధింపబడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గా పిలుస్తున్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామమే ఆయనకు అండ అంటారు స్వామిజీ. ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి దానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయంటే అది ఆ దేవదేవుడు కల్పవృక్ష నారసింహ సాలగ్రామం యొక్క మహిమ అని చెబుతుంటారు ఆపద లో అన్నగా, ఆప్యాయత లో అమ్మగా కష్టకాలంలో కన్న తల్లిగా, భరోసా లో కన్న తండ్రి గా సేవల%శీ%దిస్తూ ప్రతి జీవిలో పరమాత్మని చూస్తున్న పరిపూర్ణుడు ఈ చైతన్య స్వామి.

ఏరువాక పౌర్ణమి తెచ్చిన అవార్డులు ...

రైతు పూజోత్సవ వేడుకలు అనేక అవార్డులను తెచ్చి పెట్టింది . 2022 లో ఉభయ తెలుగు రాష్ట్రాలలో 1008 మంది రైతులతో 108 గ్రామాలలో ఒకేసారి ఏరువాక పౌర్ణమి వేడుకలను జరిపి ఔరా అనిపించిన ఓ సాధారణ రైతు బిడ్డ ఈ చైతన్య స్వామి.నాడు ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపినందుకుగాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు విశ్వ గురు వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొని దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్నది నృసింహ సేవా వాహిని.

మన్యం లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న బిడ్డలకు రక్తదానం

2017 వ సంవత్సరంలో చతిస్గడ్ నుంచి వచ్చిన ఓ దంపతులు తమ బిడ్డకు తల సేమియా వ్యాధి ఉందని ప్రతినిత్యం రక్తం ఎక్కించాలని తమ దగ్గర ధనం కూడా లేదని, వలస కూలీలుగా వచ్చి ఇక్కడ బ్రతుకుతున్నారని ఎవరో చెబితే రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో చైతన్య స్వామిని కలవడం జరిగినది. అప్పటికప్పుడు వారి బృందాన్ని సమీకరించి రక్తాన్ని ఇచ్చి ఆపదలో ఆపద్బాంధవుడుగా నిలిచింది శ్రీనృసింహ సేవా వాహిని

పితృ కార్యాలు చేస్తున్న పెద్ద కొడుకులి....

ప్రతి సంవత్సరం పితృ దేవతలకు శ్రాద్ధ తర్పణ కార్యక్రమాలను నిర్వహిస్తూ కొడుకులు లేనివారింట పెద్దకొడుకుగా ఉంటూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ సమాజసేవే పరమావధిగా ప్రతినిత్యం సేవలో తరిస్తున్నది నృసింహ సేవా వాహిని

పేదల కష్టాలు తెలిసిన పరమాత్మ ఈ చైతన్య స్వామి....

నృసింహ సేవా వాహిని స్థాపించి లక్షలు మందికి సేవలు చేస్తున్న ఈ కృష్ణ చైతన్య స్వామి తల్లిదండ్రులు శ్రీధర్ శర్మ వసుదమ్మలు,ఓ సాధారణ రైతు కుటుంబానికి చెందినటువంటి వారు అందుకే ఈ మహాత్ముడు సేవను ఎంచుకొని ప్రతి నిత్యం లక్షలమందిని చేరదీస్తూ అపదలో ఆదుకుంటున్నారు ముమ్ముందు ఇంకా ఎన్నో మరెన్నో సేవలు ఈ లోకానికి చేయాలని మనం కూడా కోరుకుందాం.



## తెలంగాణా ప్రయోజనాల కొరకు పనిచేసే ప్రజాప్రతినిధులు కావాలి ఢిల్లీ గులాముగిరుల మనకొద్దు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలో బుధవారం తురుబాక, రామకృష్ణాపురం, బండారుగూడెం, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా ఉపాధి హామీపనులు చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నిత్యంప్రజా క్షేత్రంలో ప్రజాలకొఱకు పనిచేస్తూ ప్రజలసమస్యలపై చట్టసభలలో ప్రజల పక్షాన మాట్లాడే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని గత ఐదు ఏండ్లలో మన మహాభూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి మలోత్ కవిత గారు పార్లమెంట్ లో గౌరవ తెలంగాణా మాజిముఖ్య మంత్రి తెలంగాణా రాష్ట్ర సాధకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సూచనలు సలహాల తోటి పార్లమెంట్ లో తెలంగాణ లో పండిన ధాన్యం కొనుగోలు పై కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వెతిరేకంగా పార్లమెంట్ లో పలుమార్లు నిరసన తెలిపారని ధాన్యం కొనే వరకు తెలంగాణా రైతుల పక్షణా పోరాడి ధాన్యం కొనుగోలు చేసేవిధంగాపొరడరని అదేహేవిధంగా పార్లమెంట్ లో మహిళ బిల్లు కొరకు పలుమార్లు పార్లమెంట్ లో మాట్లాడారని అందుకే ప్రజలకొఱకు చట్టసభలలో మాట్లాడే వారినే మనం ఎన్నుకొని ఓటువేసి గెలుపించు కునే బాధ్యత మన అందరిపై ఉన్నదని అందుకే ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ మహాభూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి మాలోతు కవిత గారి ఎన్నికల గుర్తు కారు గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలోదుమ్ముగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, తురుబాక మాజీ సర్పంచ్ భూక్య చందు.పార్టీ యూత్కమిట్ నాయకులు కుమ్మరికుంటా సూర్య, మోతుకురి షెడ్రాక్, బొల్ల రవీంద్ర, బూడిద పుల్లారావు, బురం భూపతి, చెలికాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీన గౌరవనీయులైన కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ మరియు హెలిపాడ్ ఏర్పాట్లు వనపర్తి ఎస్పీ రక్షిత కె మూర్తి పరిశీలించారు. హెలిపాడ్, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటులుపరిశీలించడమైనదిబందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.కేంద్ర హెూంమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర హెూం శాఖ మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీ వీరారెడ్డి డిఎస్పి శ్రీ వెంకటేశ్వరరావు వనపర్తి సీఐ నాగభూషణం స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ ముని , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్ వనపర్తి టౌన్ ఎస్సై లు జయన్న రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## యంగల శామ్యూల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలం కలకోట గ్రామ ఎంపీటీసీ యంగల మార్తమ్మ భర్త యంగల కనకయ్య తండ్రి యంగల పెద్ద సామ్యూల్ ఇటీవల మరణించడం జరిగింది. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో పెద్దకుమారుడు యంగల ఆనందరావు, తోటపల్లి కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతు తెలిపిన "ప్రజారాజ్య సమితి"

### మంచిర్యాల జిల్లా ప్రజా రాజ్య సమితి అధ్యక్షులు సల్లూరి మహేష్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం / నస్పూర్**




మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలో బుధవారం ప్రెస్ క్లబ్ నిర్వహించిన ప్రజా రాజ్య సమితి జిల్లా అధ్యక్షులు సల్లూరి మహేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజారాజ్యసమితి మద్దతు ప్రకటిస్తున్నట్టుగా ఆయన సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభలో నేనున్నా.. లోక్ సభకు నా తమ్ముడిని పంపండి!

-కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి వ్యాఖ్య
-పులిపాటి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

నేను రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నా.. నా తమ్ముడు రామసహాయం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపించండి.. ఆయన పార్లమెంటులో అడుగు పెట్టడం ఖాయమే.. మెజారిటీ కోసమే మనందరి తాపత్రయం.." అని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో మేమిద్దరం జిల్లాను ప్రత్యేకంగా అభివృద్ధి చేసే గొప్ప అవకాశం కలుగుతుందని చెప్పారు. ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ స్థానంలో బిజెపి పోటీ చేయడం శోచనీయమన్నారు. ఆ మతతత్వ పార్టీని అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. తాజా ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని సోనియమ్మ ఆచితూచి ఎంపిక చేశారని తెలిపారు. వందలాది ఎకరాలను దానం చేసిన దాతృత్వం ఆ కుటుంబానికి సొంతమని కొనియాడారు.

**పులిపాటి నాకు మూడు దశాబ్దాల సహచరుడు..**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తనకు మూడు దశాబ్దాల సహచరుడని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నలమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి తాము రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోయినప్పటికీ పులిపాటి ఖమ్మంలో పులిలా బతికాడని కొనియాడారు. ప్రతి మనిషికీ ఒకే జన్మ ఉంటుందని, ఆ జన్మను సార్థకం చేసుకోవడంలోనే వారి గొప్పదనం దాగి ఉంటుందని తెలిపారు. పులిపాటి ప్రసాద్ ప్రధానమంత్రితో సైతం అవార్డులను పొందిన ఘన చరిత్రను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్ప పరిణామని తెలిపారు. రఘురాం రెడ్డి నాన్ లోకల్ అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆయన పక్కా లోకల్ అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్



అభ్యర్థులకు ఇచ్చినట్లే ఎంపీ అభ్యర్థి రామ సహాయానికి కూడా భారీ మెజార్టీని అందించి కాంగ్రెస్ కు, ఆ పార్టీ అధినేత్రి సోనియమ్మకు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఖమ్మం పౌర సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు నిర్వహించగా, భారీ జన సందోహంతో సభ సక్సెస్ అయినందున డాక్టర్ పులిపాటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంపిగా రంజిత్ రెడ్డిని ఆశీర్వదించండి

కుల్కచర్ల, బండ వెలికిచర్ల రోడ్ షోలో రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ముమ్మరంగా ప్రచారం
కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే మన లక్ష్యం
పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల బండ వెలికిచర్ల రోడ్ షోలో డీసీసీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలను ఉద్దేశించి మండల కాంగ్రెస్ కార్యకర్తల రోడ్ షో సమావేశం నిర్వహించినారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రథమ లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను ఎగుర వేసి బహుమానంగా ఇచ్చామని అన్నారు.డ్వాక్రా మహిళ సంఘాలకు 10లక్షలు వడ్డీలేని రుణాలు అందిస్తామని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.అదేవిధంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి మాట్లాడుతూ చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ గెలుపు కొరకు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని పేర్కొన్నారు.ఆరు గ్యారంటీ పథకాలు పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తిగా అమలు అవుతాయని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదని సూచించారు.ఇప్పుడున్న పరిస్థితిలో అందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మ,సోసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,జిల్లా యువ నాయకులు రవి నాయక్,జిల్లా యువ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్,సుభాష్ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి,మండల ఎస్సి సెల్, ఎస్టి సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు జెలీల్ బాయ్,వేముల రాములు,బోయిని కృష్ణయ్య,వెంకటేష్,బూత్, అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు అపూర్వ స్పందన..!అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

డప్పు సప్పుల మధ్య.. ఊరేగింపుల్లో హెూరుగా సాగిన ప్రచారం ఎన్నికల ప్రచారంలో ప్రజల అభిమానం మరువలేనిది కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతూ అపూర్వ స్పందన ఇవ్వడం గెలుపుకు సంకేతమని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మండలంలోని కడుకుంట్ల పెద్దగూడెం పలు గ్రామాలలో హెూరాహెూరీగా ప్రచారం సాగింది. ప్రచారంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 25 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీ ప్రజలు గెలిపించాలని, రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేసే సంక్షేమ పథకాలకు శ్రీకరం చుట్టిన మన్నారు. బడుగు బలహీన వర్గాలకు సమస్యలు, సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో మోడీ చేసింది ఏమీ లేదని అబద్దాల హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే భారతదేశం ప్రపంచ పటంలోనే టాప్ జాబితాలో చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి , మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్



నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ప్రచారం

మండల బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం కిష్టంపల్లి, తంగేడ్ పల్లి,కిష్టంపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు తెలిపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఉపాధి హామీ కూలీలను కోరిన చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య,బీజేపీ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీకి మద్దతు తెలుపుతూ,చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని, బిజెపి పార్టీతోనే సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షుడు ఉమాపతి,మాసయ్య,రాము,కేశవులు,మధు,శ్రీకాంత్,రాఘవేందర్,కార్తీక్,శివ,రమేష్,సీతారాం, రమేష్,రాకేష్,జగదీష్ పాల్గొన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండలంలోని బైరాగులపాడు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండలాధ్యక్షుడు లంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీల పథకాల అమలును ప్రజలకు వివరిస్తూ ఈనెల 13వ తారీకు న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణ రెడ్డి, దర్శిసాంబశివరావు, జీలకర్ర వెంకటేశ్వరరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సమక్షంలో చేరికలు ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

కాంగ్రెస్ పార్టీతో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని చామలోని బావి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సర్పంచులు కేసాని సుధాకర్ రెడ్డి కేసాని నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో భువనగిరి ఎంపి సీటు గెలవడం ఖాయమని మాజీ షాదీఖాన చైర్మన్ ఎండి ఖలీల్ అన్నారు.భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్జి చామలకిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరనిఅన్నారు.మునుగొడు అభివృద్ది కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చౌటుప్పల్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

## చామల కిరణ్ గెలుపు లక్ష్యంగా చేరికలు



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకుల బాల్ రెడ్డి ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఆలింపు ర్, ఎస్ఎంసి చైర్మన్ బంటు విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు , అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నానని అన్నారు, అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వారు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని, అందుకోసమే రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో చేయి గుర్తుకే ఓటు వేసి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్, మండల నాయకులు మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, పెదపాటి కరుణాకర్, మంతాపూరి రాములు. పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలని గారడీలే అని అంటున్న మాజీమంత్రి కేటీఆర్





కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

కల్వకుర్తి రోడ్ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలని అబద్దాలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను ఓడించాలని.రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు కాలేదు, రైతుబంధు అమలు కావడం లేదని

కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ గారడీలేవని! మంత్రి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా 5 గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం అబద్ధం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పేగులు మెడలో వేసుకుంటానని అంటున్నడు

జేబులో కత్తెర పెట్టుకునే వాడు దొంగ కాదా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు.కేసీఆర్ గురుకులాలను స్థాపిస్తే సమర్థవంతంగా నడిపిన గొప్ప ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్.

మహిళలకు మహాలక్ష్మి కింద రూ.2500 ఆర్థిక సాయం అందడం లేదువృద్ధులు,వికలాంగులకు పెన్షన్లు రూ.4,000 వేలకు పెంచుతానని పెంచలేదు.

మార్పు అంటే ఇదేనా? కాంగ్రెస్ పాలనలో ఏమీ మారలేదు

నాగర్ కర్నూల్ తో పాటు అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలిపించాలి

గుంపు మేస్త్రి ప్రభుత్వం మెడలు విడిపించాలంటే బీఆర్ఎస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలి

బీఆర్ఎస్ చోటా బాయ్... కాంగ్రెస్, బడా భాయ్... బిజెపితో ఎన్నికల్లో తలపడుతుంది.కృష్ణాజిల్లాలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా.కాంగ్రెస్ నోరు మెదపడంలేదుపాలమూరు-రంగారెడ్డి ద్వారా పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయుటకు కేసీఆర్ రిజర్వాయర్లు నిర్మించాడు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద అనేక రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కేసీఆర్ దే

ప్రపంచ మార్కెట్లో క్రూడాయిల్ ధర తగ్గినా దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదు?

### మోడీ హయాంలో 34 శాతం సుంకం ప్రజలపై వేశారు

30 లక్షల కోట్ల పన్నులు ప్రజలు కడితే అందులో 14 లక్షల కోట్లు అదానీ,అంబానీలకు వేల కోట్లు రుణమాఫీ చేసింది మోడీ ప్రభుత్వం కాదా

రామ మందిరంతో ఓట్లు అడగడం తప్ప బిజెపి ఎలాంటి అభివృద్ధి చేయలేదు

బిజెపి దేశంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేసిందో.మోడీ సమాధానం చెప్పాలి.ప్రభుత్వాన్ని నడపడం అంటే .పాన్ డబ్బా నడిపినట్లు కాదు.రేవంత్ రెడ్డిపై విమర్శ దేశంలో నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయి. దీనికి కారణం మోడీ నియంతపాలనే అందుకే బి ఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. జడ్పిటిసి సభ్యుడు ఉప్పల వెంకటేష్. ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు విషిత రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కౌన్సిలర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# తనిఖీలలో 4 లక్షల 38,500/- రూపాయలు మరియు 166 లీటర్ల మద్యం స్వాధీనం

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు తనిఖీలు నిర్వహించగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 21 లీటర్ల మద్యం, పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో 55,000/-, చిన్నంబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో 70,500/-, ఘన పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 99 మీటర్ల మద్యం, కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 72,000/-, ఆత్మకూరు పోలీస్ స్టేషన్పరిధిలో1,41,000/-మరియు పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/-, మద్యం, 46 లీటర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం 4,38,500లి /- రూపాయలు మరియు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 166 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛమరియునిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్




శాఖ పనిచేస్తున్నదనితెలియజేశారు.

# పోస్టల్ బ్యాలెట్ పొడిగింపు:: ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 8 : పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు.

బుదవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనం లో మహబూ బాబాద్ పార్లమెంటు, ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లోని సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియో గించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి ఓ ఐ టి డి ఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి శ్రీజ లతో కలిసి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ సేకరణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు జాగ్రత్తలు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని హితవు పలికారు.

ఈ నెల 4వ తేది నుండి 8వ తేదీ వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో 1831 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని తేదీని




మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ నియోగించుకోవాలని సూచించారు. ఎప్పటి లాగే ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బాలేట్ వినియోగానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించు కోవాలని అన్నారు. అధికారులు సిబ్బంది పోస్టల్ బాలెట్ వినియోగంపై ఫోకస్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోస్టల్ బాలేట్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్, విధులు నిర్వ హించే సిబ్బంది ఎన్నికల సంఘం ఉత్తర్వులు మేరకు యథా విధిగా విధులకు హాజరుకావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, కలేక్టరేట్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# ఉన్నది ఉన్నట్టుగా చూపిస్తున్న టీవీ9 కు ప్రత్యేక ధన్యవాదాలు

ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్

ప్రజా గొంతుక/ హైదరాబాద్




ఆంధ్రప్రదేశ్ సీఎం జగనన్న గురించి ఉన్నది ఉన్నట్లు నిర్భయంగా చెప్పిన దమ్మున్న ఛానల్ టీవీ9 కు చేతులు జోడించి నమస్కారం చేస్తున్నాను అని జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్ అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో జగనన్న ఇంటర్వ్యూ చేసినప్పుడు జగనన్న ఏం చేస్తాడో 99% చేసి చూపించాడు ఈరోజు 2024 8 తారీఖున టీవీ9 ద్వారా జగనన్న ఇంటర్వ్యూ ఏం చేయబోతున్నాను ఆంధ్ర ప్రజలకు అభిమానులకు కార్యకర్తలకు ఏం చేశాను ఏం చేయబోతున్నాను చెప్పినటువంటి జగనన్న జగనన్న మంచి పనులు గుర్తించి ప్రజలకు తెలియజేస్తున్నటువంటి టీవీ9 యజమాన్యానికి మా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను ఏది ఏమైనా వాస్తవాలను చూపించే టీవీ9 కు జగనన్న గురించి చూపించినటువంటి ప్రేమ ఆత్మీయతకు జగన్ అభిమానులకే కాదు యావత్తు ఉమ్మిడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజశేఖర్ రెడ్డి అభిమానులు అందరూ టీవీ9 చూస్తున్న ప్రేక్షకులందరూ మీకు అభినందనలు తెలియజేస్తూ మీరు ఇలాంటి ప్రోగ్రాలు మరెన్నో చేయాలని ఆ దేవుని ఆశీస్సులు టీవీ9 పై ఉండాలని మీకు మా నాయకుడు జగనన్నకు చూపించిన ప్రేమకు న్యాయానికి నిలబడినటువంటి చానల్కు యజమాన్యానికి చేతులు జోడించి నమస్కరించింది జై జగనన్న జై జగనన్న ఆంధ్రప్రదేశ్లో మోసకారి చంద్రబాబు నాయుడు పార్టీ నమ్మే పవన్ కళ్యాణ్ దొంగ హామీలు మోసపు మాటలు ప్రజలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఊరుకోరు అని హెచ్చరించారు.

# బీజేపీ మళ్లీ వస్తే సార్వత్రిక ఎన్నికలుండవ్




ఆ పార్టీ డబుల్ 'ఏ' కు దోచిపెడుతున్నది
- క్టేసీఆర్ గురించి మాట్లాడటం టైమ్ వేస్ట్
- కాంగ్రెస్‌కు 15 సీట్లు%ొ%బీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు
-జూన్ 5 తర్వాత కాంగ్రెస్‌లోకి 25మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
-త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ : మీట్ ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
-హైదరాబాద్

దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే సార్వత్రిక ఎన్నికలనేవే ఉండవని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్లలో చేసింది ఏమీ లేకపోవడంతో ఆ పార్టీ నేతలు దేవుడి పేరిట ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారంటూ మోడీ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయిందనీ, అప్పుడే ట్యాక్స్ ఎలా వసూలు చేస్తామని ప్రశ్నించారు. పదేండ్ల బీజేపీ హయాంలో దేశ సంపదను అదానీ(ఏ), అంబానీ (ఏ)లకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు పేదలుగానే ఉన్నారనీ, పెద్దలు మాత్రం లక్షల కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ నిర్వహించిన 'మీట్ ది మీడియా' లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే మరో ప్రమాదం కూడా ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేస్తుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. తమ పార్టీ అధికారం లోకి వస్తే దేశంలో కులగణన ఆధారంగా రిజర్వేషన్లను పెంచుతామన్నారు. తద్వారా దేశ సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇది బీజేపీకి ఇష్టం లేదన్నారు. అందుకే రాముడ్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెంచేలా మోడీ మాట్లాడుతున్నా రని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామంటూ చెప్పి హిందువుల ఓట్లు పొందాలని చూస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తోందని విమర్శించారు. పేదలకు డబ్బులు పంచుతానంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ%ొ%ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బీజేపీకి మధ్యే పోటీ ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 లేదా 15 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ చేస్తామనీ, అందులో భాగంగా అసెంబ్లీ సీట్లు 154కు పెరగబోతున్నాయనీ, అందులో 120 కాంగ్రెస్ సాధించి మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ శకం ముగిసింది**

రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ శకం ముగిసిందని మంత్రి కోమటిరెడ్డి ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ఆయన%ొ% ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. వారి కుటుంబమే బాగుపడింది తప్ప ప్రజలు బాగుపడలేదన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రానున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ రెండు నియోజకవర్గాల్లో డిపాజిట్ల కోసం సర్వశక్తులొడ్డుతున్నదన్నారు. కొన్ని చోట్ల బీజేపీకి లోపాయికారిగా మద్దతు ఇస్తున్నదని ఆరోపించారు. వరంగల్‌లో కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు చూస్తే నవ్వొస్తుందనీ, బ్రహ్మానందం జోకుల్లా కేసీఆర్ మాటలు ఉంటాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దొంగ దీక్షలు చేశారని ఆరోపించారు. ఆయన దీక్ష సమయంలో నిమ్స్‌లో చేరిన తర్వాత ఏమేమీ మందులు వాడారో త్వరలో రికార్డులు బయట పెడతామన్నారు. తెలంగాణ కోసం తాను కూడా 10 రోజులు దీక్ష చేసినట్టు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను ఉద్యమం చేశానన్నారు. సాగర హారం సందర్భంగా తనకు మూడు రబ్బర్ బుల్లెట్లు తగిలాయన్నారు. ప్రతిసారీ డ్రామాలాడే కేసీఆర్‌కు ఎంత పెద్ద శిక్ష వేసినా తప్పు లేదన్నారు. ఎంపీ సంతోష్‌రావు ఒక్క లైసెన్స్ పేరుతో పది బార్లు నడిపారని ఆరోపించారు. వాటి మీద వేల కోట్లు సంపాదించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు సాండ్, ల్యాండ్, లిక్కర్ మాఫియా నడిపారని విమర్శించారు.

**పదేండ్లు రేవంతే%ొ% సీఎం**

పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆయన ప్రతి ఒక్కర్ని గౌరవిస్తారని తెలిపారు. ప్రజల కోసం ఏదో చేయాలనే తపన రేవంత్‌కు ఉందన్నారు. ఆయనలో వైఎస్ రాజశేఖరరెడ్డి కనిపిస్తున్నారని తెలిపారు. తనకు మంత్రి పదవి కావాలని కూడా అడగలేదన్నారు. తనకు ఇష్టమైన శాఖ ఇచ్చారని చెప్పారు. రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన కోసం పట్టుబట్టి రూ. 50వేల కోట్లు తెచ్చారని తెలిపారు. ట్రిబుల్‌ఆర్‌ను పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తెలంగాణ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నష్ట పోయిందన్నారు. వందేండ్లైనా అక్కడ కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఐకానిక్ టవర్స్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, రవికాంత్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## మునగాలగ్రామప్రచారంలోపాల్గొన్నకొప్పుల.లక్ష్మీనారాయణ రెడ్డి.





ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగాఏఐసీసీకార్యదర్శిసంపత్,కుమార్,ఆదేశాల మేరకు మునగాల గ్రామంలో కాంగ్రెస్, పార్టీ నాయకులు కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీశ్రేణులుఇంటింటిప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేయాలని, బ్యాలెట్,నమూనాలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తు సీరియల్ నెంబర్ (4) ను బ్యాలెట్, పేపర్లోచూపిస్తూగడపగడపకు ప్రచారం చేయడం జరిగింది.

ఇంటింటిప్రచారంలో గ్రామప్రజలుకొప్పుల.లక్ష్మీనారాయణ రెడ్డిదృష్టికి ఇందిరమ్మరాజ్యంలోకట్టించుకున్న ఇల్లు తప్ప, గత(10)సంవత్సరాలుగాఒకఇల్లుకూడారాలేదని, గ్రామప్రజలు తమ ఆవేదననుచెప్పడంజరిగింది. లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూమళ్లీ ఇందిరమ్మరాజ్యంవస్తుందిపేదలకుమళ్లీఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేందుకు, ఇది ఒక్క మంచి అవకాశం కావున ప్రతి ఒక్కరుమనకాంగ్రెస్ పార్టీఅభ్యర్థిడాక్టర్.మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి అధికమమెజార్టీతోగెలిపించాలని లక్ష్మీనారాయణ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోప్పుల జయలక్ష్మి,కురువబలరాముడు, ఎండి రాజపు, కృష్ణా రెడ్డి, హరిచంద్ర రెడ్డి, చిన్న రంగన్న , నల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిటిసి



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బచ్చన్నపేట , టిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బచ్చన్నపేట మండలం, కోడవటూరు గ్రామం నుండి ఎంపీటీసీ నీల శైలజ రమేష్ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గ్రామంలో ప్రచారం నిర్వహించి మా గ్రామం నుండి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ లోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అందుకే ఈరోజు పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ , గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్, గంగం బుచ్చిరెడ్డి, నిమ్మ కరుణాకర్రెడ్డి ,గంగరబోయిన మహేందర్, దిడిగే రమేష్ , గుర్రపు బాలరాజు, మాసాపేట రవీందర్ రెడ్డి, హరిక్రిష్ణ పాల్గొన్నారు...

## సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించండి



ప్రజల పక్షాన నిలబడుతున్న సిపిఎం ను గెలిపించండి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేటభువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ ని గెలిపించాలని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో ఎన్నికల ప్రచార సభ బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సభను ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ మాట్లాడారు. నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ను భువనగిరి ప్రాంత ప్రజలు గెలిపించాలని, కార్యకర్తలకు సూచించారు, ఎన్నో పోరాటాలు చేసి నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న ది సిపిఎం పార్టీ అని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచిందని, అన్నారు, మండలంలోని నిన్న జరిగిన భారీ ఈదుల గాలులకు నేలరాలిన మామిడి తోటలను పరిశీలించి, రైతులను పరామర్శించి, తక్షణం ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్వి రమణ రాష్ట్ర సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్వి రమణ, బుర్రి ప్రసాద్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ,భూక్య చందు, నాయక్ సిఐటియు రాష్ట్ర నాయకులు సోమన్న, మండల కమిటీ సభ్యులు మిన్నెలాపురం ఎల్లయ్య ,రావుల రవీందర్ రెడ్డి, బైరకొన్ని బలరాములు ఎడబోయిన రవీందర్ రెడ్డి, రామాగల్ అశోక్, శాఖ కార్యదర్శులు రాములు, సుధాకర్ ,అయిలయ్య, పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే బొడ్రాయి వద్ద ప్రమాణం చేయాలి....



## పూటకో పార్టీని మార్చే వాళ్లకు ఎమ్మెల్యేను విమర్శించే హక్కు లేదు
## వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

పూటకో పార్టీని మార్చే వాళ్లకు ఎమ్మెల్యేను విమర్శించే హక్కు లేదు అని బచ్చన్నపేట వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపురం గ్రామానికి చెందిన నాయకుడు తన అవినీతి అక్రమాలు బయటపడతాయని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఇప్పుడు మళ్లీ పార్టీ మారి , తన ఉనికిని కాపాడుకోవడం కోసం విమర్శలు చేస్తున్నాడు. దమ్ముంటే నారాయణపురం బొడ్రాయి వద్దకు వచ్చి ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో జనగామ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు చెప్పిన మాట ప్రకారం జనగామ నియోజకవర్గం నుండి వందల మంది ఆసుపత్రికి వస్తే ఉచిత వైద్యం అందించిన ఘనత ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని తెలియజేశారు.